ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
ఆదివారం 15-03-2026 పేజీలు : 16

## హైటెక్ మోసం

➔ దిగుబడి రాని మొక్కజొన్న
➔ మక్క రైతుల ఆశలు ముక్కలు
➔ మొక్కజొన్న రైతు కంట కన్నీరు



7 పేజీలో...

## పదవి భార్యది... పెత్తనం భర్తది..

మహిళా ప్రజా ప్రతినిధి భర్తకే ప్రోటోకాల్ ఎక్కువ..

వారిస్థానాల్లో పెత్తనం చెలాయిస్తున్న భర్తలు..

కౌన్సిలర్ మొదలు చైర్ పర్సన్ వరకు ఇదే తంతు..

విధి నిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు..

అధికారుల పక్కన నిలబడి సమీక్షలు నిర్వహించడానికి ఆయనకు ఉన్న అధికారం ఏమిటి..?

16 పేజీలో...

## క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

క్రైస్తవ సమాజానికి పాటుపడుతున్న దీపక్ జాన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్

9 పేజీలో...

## సుక్మాలో నక్సల్స్ డంప్ స్వాధీనం

# భద్రతా దళాల భారీ విజయం

చర్ల, మార్చి 14 (విజన్ ఆంధ్ర): చర్ల మండల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా దళాలు మావోయిస్టులకు గట్టి షాక్ ఇచ్చాయి. గోమ్‌గూడ గ్రామ సమీపంలోని పోడియంపారా అటవీ ప్రాంతంలో నక్సలైట్లు భారీగా పేలుడు పదార్థాలు, సామగ్రిని దాచిపెట్టారన్న పక్కా సమాచారంతో సీఆర్‌పీఎఫ్ రెండు వందల ఇరవై ఆరవ బెటాలియన్ దళాలు మెరుపు దాడి నిర్వహించాయి.

?ఉన్నతాధికారుల పర్యవేక్షణలో అసిస్టెంట్ కమాండెంట్ జి. నబీ నేతృత్వంలోని బృందం శనివారం తెల్లవారుజామునే ఈ గాలింపు చర్యలు చేపట్టింది. అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టిన దళాలు, జాగిలాలు మరియు బాంబు స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా తనిఖీ చేయగా మావోయిస్టులు దాచిన రహస్య స్థావరం బయటపడింది.

?స్వాధీనం చేసుకున్న వస్తువులు

ఈ సోదాల్లో భారీ మొత్తంలో అమ్మోనియం నైట్రేట్ పేలుడు పదార్థం, మావోయిస్టు మ్యాగజైన్లు, మ్యాపులు, విద్యుత్ వైర్లు, బ్యాటరీలు మరియు స్విచ్‌లు లభించాయి. వీటితో పాటు స్లీపింగ్ బ్యాగులు, వర్షం నుండి రక్షణ పొందే టార్పాలిన్ పట్టాలు,



గొడుగులు, కత్తులు, మందు బిళ్లలు మరియు పెద్ద ఎత్తున వంట సామగ్రిని భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి.

?శాంతి భద్రతలే లక్ష్యం అడుగులు

ఈ విజయం మావోయిస్టుల కార్యకలాపాలకు పెద్ద దెబ్బ అని కమాండెంట్ పేర్కొన్నారు. అప్రమత్తంగా వ్యవహరించి ముప్పును తప్పించిన సైనికుల ధైర్యసాహసాలను ఆయన అభినందించారు. ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, మావోయిజం నిర్మూలన కోసం భవిష్యత్తులోనూ ఇటువంటి ఆపరేషన్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు

## ఆశ వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలి: ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భైంసా,మార్చి 14(విజన్ ఆంధ్ర) : రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు, శనివారం ఆయనను కలిసిన ఆశ వర్కర్లు తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ఆశ వర్కర్లకు రూ,18 వేల వేతనం అందించాలని కోరారు, రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో వీరి తరపున గళం విప్పుతామని హామీ ఇచ్చారు, డిమాండ్లు నెరవేర్చకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని వర్కర్లు హెచ్చరించారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నరేష్ మృతి.. మెట్ పల్లి గ్రామంలో విషాదం

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చి 14) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అంతడుపుల నరేష్ హైదరాబాదులో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు శనివారం తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం ,శంకరపట్నం మండలం ,మెట్ పల్లి గ్రామానికి చెందిన, వంగల సంపత్ రెడ్డి, అంతడుపుల నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు, ఈ నెల 13న మొలంగూర్ శివారులో గల శ్రీ లక్ష్మీ ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో శుభకార్యానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి, వస్తుండగా మార్గమధ్యంలోని మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సంపత్ రెడ్డికి, నరేష్ కు బలమైన దెబ్బలు తగలడంతో చికిత్స నిమిత్తం హుజురాబాద్ కు తరలించగా, నరేష్ తలకు బలమైన దెబ్బ తగిలి అధిక రక్తస్రావం కావడంతో, నరేష్ పరిస్థితి విషమంగా ఉండగా కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు పట్టణం లోని, నీమ్స్ ఆస్పత్రికి తరలించగా ,చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై రాజకీయ కసరత్తు

నాలుగు స్థానాల కోసం నేతల మధ్య పోటీ...

పార్టీల్లో అంతర్గత చర్చలు వేగం

16 పేజీలో...

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

తెలకపల్లి,మార్చి13 (విజన్ఆంధ్ర) మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ బోధన చేసిన వారికి బహుమతులు అందజేశారు సమావేశంలో ప్రిన్సిపల్ శివ ప్రసాద్ కరస్పాండెంట్ విజయ్ గౌడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శృంగేరి పీఠాధిపతి తో విజయ పత్రము అందుకున్న ఈశ్వర శర్మ



తెలకపల్లి, మార్చి 14 (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి గ్రామానికి చెందిన ఈశ్వర శర్మ తిరుమల తిరుపతిదేవస్థానం వారు, తిరుపతి ధర్మగిరి వేద పాఠశాల నందు నిర్వహించిన 29వ వేద శాస్త్రాగమ విద్వత్ సదస్సులో,నాగర్ కర్నూల్ జిల్లా, తెల్కపల్లి మండలంలో ఉన్న శివాలయంలో అర్చకుడు సాయి టఈశ్వర శర్మ ఊ సన్నాఫ్ మహానంది శర్మ, శైవాగమ విభాగమ పరీక్షల్లోప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై,విజయ పత్రమును ,శృంగేరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ తీర్థ మహా స్వామివార్ల కరకమలములచే విజయ పత్రమును పొందినారు, ఈ సందర్భంగా మన ప్రాంతానికి చెందిన సాయి ఈశ్వర్ శర్మకు ఇలాంటి పురస్కారం లభించడం గర్వకారణం అని గ్రామస్తులు పెద్దలు పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## బోధన్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



బోధన్,మార్చి14 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని పాన్ గల్లీలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో ఆరుగురు ప్రత్యేక వైద్యులచే పరీక్షలు చేపట్టారు. శిబిరంలో మొత్తం 222మంది ప్రజలకు వైద్య పరీక్షలు చేయగా అవసరమైన వారికీ రక్త పరీక్షలు చేపట్టి మందులను అందించారు. ఈ సందర్భంగా ఉప వైద్యాధికారిణి సమత తో కలిసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి రాజశ్రీ ఆరోగ్య శిబిరాన్ని సందర్శించారు. రోగులకు అందించే వైద్య సేవలు, చేసే రక్త పరీక్షలు,మందుల పంపిణీని పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చిన వారితో మాట్లాడి వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారిణి ప్రవళిక, సూపర్ వైజర్లు రవి, యాదమ్మ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు మౌనిక, శాంత, స్వర్ణలత,ఆశ కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ సత్యం, ఫార్మసీ భార్గవి, విజయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లోనే పట్టణాభివృద్ధి..

### మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

మరిపెడ , విజన్ ఆంధ్ర : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రజా ప్రభుత్వం లోనే సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12,10 వ వార్డులలో వార్డు సభ్యులు, మున్సిపల్ అధికారులతో కలసి చైర్ పర్సన్ పర్యటించి, పారిశుద్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయంలోనే మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి చేరువవుతుందని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. వార్డులలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులను కాలనీల వాసులతో కలసి పరిశీలించారు. మరిపెడ లోని సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తీరుపై వార్డెన్ లను అడిగి తెలుసుకొని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. తడి చెత్త, పొడి చెత్త., పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. పలు వార్డులలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి, తొందరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి,వార్డు కౌన్సిలర్లు జాటోతు సురేష్, మెరుగు రాము, ఇస్లావత్ తిరుపతి,గంట్ల గౌతమ్ రెడ్డి, బేబీ రవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాజోద్దీన్,షేక్ అజీజ్, అప్సర్,అలువాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి,నరేష్ రెడ్డి,రవికాంత్,బానోత్ చీనా,లచ్చిరామ్,బాల్య, లెజెండ్ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలతోనే గ్రామాలల్లో పచ్చదనం

**- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ.**

**- గ్రామ పచ్చదనంపై ప్రత్యేక దృష్టి సారించిన సర్పంచ్.**

**- నందిగామలో కొనసాగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పనులు.**

**- నర్సరీని పరిశీలించిన సర్పంచ్ కొమ్ము కృష్ణ.**

నందిగామ:మార్చ్ 14(విజన్ ఆంధ్ర న్యూస్): నర్సరీలతోనే గ్రామాలల్లో పచ్చదనం వెల్లివిరుస్తాయని,భావితరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకుని,మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల రూపురేఖలను మార్చేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె ప్రగతి ప్రగతి ప్రణాళిక 99రోజుల పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నందిగామ మండల కేంద్రంలోని నర్సరీని స్థానిక సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ పంచాయతీ పాలకవర్గంతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం, మొక్కలు నాటడం,విద్యుత్ సమస్యల పరిష్కారం,నర్సరీలలో శుభ్రం చేయడంతో పాటు పల్లెలను ఆదర్శ గ్రామాలుగా, హరిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. భావితరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకుని,మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి,పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మొక్కల పెంపకం మరియు నర్సరీ సంరక్షణపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడంలో నర్సరీల పాత్ర అత్యంత కీలకమైనదని,పల్లె ప్రకృతి వనాలు,నర్సరీల ద్వారా గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ప్రతి మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం పంచాయతీ అధికారులు మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గ్రామంలో పారిశుధ్యం, పచ్చదనం మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సార వెంకటేష్ గౌడ్,వార్డుసభ్యులు శివగల్ల సురేష్,బొమ్మగల్ల నర్సింలు,పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి,కారోబార్ శ్రీనివాస్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ చించేట్టి కృష్ణ గౌడ్,నాయకులు కార్యకర్తలు చించేటి శివకుమార్ గౌడ్,బుర్రి నరేందర్ రెడ్డి,జంగయ్య,ప్రేమ్ కుమార్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రేఖలు మారుస్తాం

**- మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ రామేశ్వర్, గూడెం రాములు యాదవ్**



మర్పల్లి, మార్చి 14 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రం సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, సంక్షేమం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ రామేశ్వర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ లు స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు నూతనంగా మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులకు వారు కొబ్బరికాయ కొట్టి, భూమి పూజ నిర్వహించి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొంతకాలంగా పార్టీ కార్యాలయం ముందున్న రహదారి గుంతలమయంగా మారి, వర్షాకాలంలో నీరు నిలిచి స్థానికులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక నిధులను మంజూరు చేయించామని, నేడు ఆ పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో మర్పల్లి మండలంలో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి అధిక నిధులు మంజూరు చేస్తున్నారని వారు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి గల్లీలో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టి, మర్పల్లిని ఒక ఆదర్శ మండల కేంద్రంగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేవలం రోడ్లే కాకుండా, తాగునీరు, వీధి దీపాల వంటి సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కొప్పుల ప్రభు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోటి గారి జగదీశ్వర్ ,సీనియర్ నాయకులు సుభాష్ యాదవ్, ఉప్పరి నాగేష్, దివాకర్, మాజీ ఎంపీటీసీ శేఖర్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు వడ్ల వెంకటేశం, సర్వేశ్, నరసింహులు యాదవ్,పంతులు బావి శ్రీను, షాతేల్లి రంగారెడ్డి,మారుతి, శేఖర్, దుగ్గని రంగయ్య, గౌస్, మన్నె పాండు, బోడెల్ల విజయ్, భద్రప్ప, అనంత్ రెడ్డి,మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అమరజీవి మద్దికాయల ఓంకార్ శతజయంతి సభకు ఆహ్వానం

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 14 విజన్ ఆంధ్ర : కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎంసీపీఐయు పార్టీ అమరవీరుల స్తూపం వద్ద కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి సందర్భంగా వాల్ పోస్టర్లను పార్టీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓంకార్ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ప్రజానాయకుడని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన నేతగా గుర్తింపు పొందారని తెలిపారు. శతజయంతి సందర్భంగా మార్చి 17న హైదరాబాద్ రవీంద్ర భారతిలో రాష్ట్రస్థాయి సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభను ప్రజలు, ప్రజాతంత్రవాదులు, యువజనులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంసీపీఐయు మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.

కార్యక్రమంలో దుర్గం లక్ష్మి, పసులేటి వెంకటేష్, కామెర పద్మ, దుర్గం రామకృష్ణ, కామెర రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## ముస్క శ్రీనివాస్ యాదవ్ అంత్యక్రియల్లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నాతరి మల్లమ్మ.

బెల్లంపల్లి ప్రతినిధి , మార్చి 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన ముస్క శ్రీనివాస్ యాదవ్ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు. శనివారం ఆయన నివాసం వద్ద నిర్వహించిన అంత్యక్రియల్లో కన్నాల గ్రామ సర్పంచ్ నాతరి మల్లమ్మ పాల్గొని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి, 7వ వార్డు సభ్యుడు అసంపల్లి నర్సయ్య, 2వ వార్డు సభ్యుడు బామండ్లపల్లి భరత్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. శ్రీనివాస్, ఎన్. మూర్తి తదితరులు హాజరై మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డెమో గ్రామంలో

### - మహిళలకు పుట్టగొడుగుల పెంపకం శిక్షణ



చౌటకూర్ మార్చి 14( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండలం పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిఏఎస్ఎస్‌జీవి) డెమో విలేజ్ కార్యక్రమం కింద మహిళలకు పుట్టగొడుగుల పెంపకం శిక్షణ ఇవ్వబడింది. స్థిరమైన అభివృద్ధి, జీవనోపాధి మద్దతు కోసం ఈ కార్యక్రమం రూపొందించబడింది. హైదరాబాద్‌లోని ×జఖీ=జు-×ఖీదీ దూళపల్లి ఎక్స్‌టెన్షన్ డివిజన్ నుంచి డాక్టర్ పి.ఎస్. శ్రీకాంత్ (శాస్త్రవేత్త), యశ్వంత్ రెడ్డి (టెక్నీషియన్)లు ఈ శిక్షణ ఇచ్చారు. ఈ సెషన్‌లో గ్రామ మహిళలు పుట్టగొడుగుల పెంపకం, స్థిరమైన ఆదాయ మార్గాలపై అపారమైన మార్గదర్శకత్వం, పిఏఎస్ఎస్‌జీవి జయశంకర్ ప్రో సిబ్బంది సహకారంతో జరిగింది. పొందారు. ఈ శిక్షణ గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు అందరూ దోహదపడుతుందని. పుట్టగొడుగుల పెంపకం ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొంది, గ్రామ ఆర్థికాభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తాయని స్థానికులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఉపసర్పంచ్ శ్రీకాంత్ గౌడ్, చాకలి నర్సింహులు, కార్యాధికారి కృష్ణ ఉన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నేరేడుచర్ల మార్చి 14 విజన్ ఆంధ్ర : హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో శనివారం ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు పట్టణం లోని ప్రధాన కూడలి లో కేక్ కట్ చేసి కార్మికులకు,విద్యార్థులకు, పట్టణ ప్రజలకు బిర్యానీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరికొప్పుల నాగేశ్వర రావు 14వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పార్టీ పెట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకొని 13 సంవత్సరం లోకి అడుగు పెట్టిందన్నారు గత ఎన్నికలలో పవన్ కళ్యాణ్ 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించి ఉప ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు అని అన్నారు. అదే విధంగా తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కూడా నేరేడుచర్ల నుండే విజయం సాధించారని అన్నారు రానున్న రోజుల్లో తెలంగాణ లో అధికారం దిశగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్రరాజు శ్రీను,అనిల్ నాయుడు లింగయ్య సాయి చరణ్,రాకేష్ నాయుడు,గంట సైదులు నరేందర్ పండు,అఖిల్,గణేష్,వినయ్,భార్గవ్,బద్రి,నజీర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్కేపల్లి రోడ్డు సమస్య త్వరలో పరిష్కారం: ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల,మార్చి 14 (విజన్ ఆంధ్ర) : ఎన్కేపల్లి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సర్పంచ్ మైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ సమస్యలను వివరించారు. గ్రామానికి సరైన రోడ్డు లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామస్థులు రోజువారీ ప్రయాణాల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రత్యేకంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వెళ్లే ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. సమస్యను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య వెంటనే స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొన్ని రోజుల వ్యవధిలోనే రోడ్డు వేయించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ఇతర సౌకర్యాలపైనా ప్రభుత్వం దృష్టి సారిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

# సైబర్ వలలో పడొద్దు.. అప్రమత్తతే రక్ష!

**-డిజిటల్ అరెస్ట్, వాయిస్ క్లోనింగ్ పేరుతో నయా మోసాలు**

**-అపరిచిత ఫోన్ కాల్స్, వీడియో కాల్స్ పట్ల జాగ్రత్త**

**-మోసపోతే వెంటనే ‘1930’కు ఫిర్యాదు చేయాలి : మర్పల్లి ఎస్సై అబ్దుల్ రావుఫ్ సూచన**



మర్పల్లి మార్చ్ 14 (విజన్ ఆంధ్ర):రోజురోజుకు సైబర్ నేరగాళ్లు కొత్త పుంతలు తొక్కుతున్నారని టెక్నాలజీని ఆసరాగా చేసుకుని సరికొత్త మార్గాల్లో అమాయకుల నుంచి డబ్బులు గుంజడమే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా పోలీసులు, బ్యాంకు అధికారులు, స్నేహితులు లేదా బంధువుల పేరుతో నమ్మించి మోసాలకు పాల్పడుతున్నారని, ఇలాంటి సైబర్ నేరాల పట్ల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని మర్పల్లి ఎస్సై అబ్దుల్ రావుఫ్ సూచిస్తున్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు సైబర్ మోసాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నేరస్థులు పోలీసుల లాగా నటించి, నకిలీ నోటీసులు పంపుతారనీ మీరు ఏదో తీవ్రమైన కేసులో ఇరుక్కున్నారని భయపెట్టి, వీడియో కాల్స్ ద్వారా ‘డిజిటల్ అరెస్ట్’ చేసి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తే వాటికి స్పందించొద్దన్నారు. సాంకేతిక (వాయిస్ క్లోనింగ్) సాయంతో అచ్చం మనకు తెలిసిన వారి గొంతుతోనే ఫోన్లు చేసి. అత్యవసర పరిస్థితిలో ఉన్నామని, ఆసుపత్రిలో ఉన్నామని నమ్మించి డబ్బులు బదిలీ చేయమంటే చేయొద్దన్నారు.

బ్యాంకు మేనేజర్లు, ఆదాయపు పన్ను శాఖ అధికారుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీ , ఆధార్ లేదా పాన్ నంబర్ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి అడిగితే చెప్పవద్దని ఒకవేళ తెలియజేస్తే క్షణాల్లో మీ బ్యాంక్ ఖాతాలు ఖాళీ చేస్తారు. సోషల్ మీడియాలో ప్రముఖుల పేర్లతో ఫేక్ ఖాతాలు సృష్టించి షేర్ మార్కెట్, క్రిప్టో పెట్టుబడుల పేరుతో బురిడీ కొట్టిస్తారని. మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ (ర్యూ), పాస్‌వర్డ్‌లు, ఏటీఎం పిన్ ఎవరికీ, ఎలాంటి పరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు.

గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే వీడియో కాల్స్ ఎట్టి పరిస్థితుల్లోనూ లిఫ్ట్ చేయొద్దని ముఖ్యంగా వాట్సాప్ ద్వారా వచ్చే న్యూడ్ వీడియో కాల్స్ తో బ్లాక్ మెయిల్ చేసే ప్రమాదం ఉందని తెలియని నెంబర్ నుంచి ఆన్సర్ చేయకపోవడం ఉత్తమం అన్నారు. తెలిసిన వారి పేరుతో అత్యవసరంగా డబ్బులు కావాలని మెసేజ్ లేదా ఫోన్ వస్తే, వెంటనే సదరు వ్యక్తికి మీరే స్వయంగా కాల్ చేసి నిర్ధారించుకోవా లే తప్ప తెలియని నంబర్లకు డబ్బులు పంపొద్దు అని అన్నారు.

మోసపోతే ఇలా చేయండి..

సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు కోల్పోతే భయపడకుండా లేదా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలి. లేదా కేంద్ర ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ ఘఎఎవతీఘతీఉఎవ.స్త్రశీజ.ఱఅ లో ఫిర్యాదు చేయాలి. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే డబ్బులు తిరిగి వచ్చే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంద నీ తెలిపారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

చిలిపిచేడ్ మార్చి 14 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ లో పది పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రమైన చిలిపిచేడ్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు శనివారం తెలుగు సబ్జెక్టుతో ప్రారంభమయ్యాయి. మండలంలో ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ సెంటర్ ఒకటే ఉండగా అందులో చిలిపిచేడ్, గౌతపూర్, చండూర్, ఫైజబాద్, సోమక్కపేట పాఠశాలల విద్యార్థులు చిలిపిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల సెంటర్ లో పరీక్షలు రాశారు. మొత్తం 134 మంది విద్యార్థులు ఈ సెంటర్ లో పరీక్షలు రాయాల్సి ఉండగా వంద శాతం విద్యార్థులు హాజరై 134 మంది విద్యార్థులు రాశారు. పరీక్షా సమయానికంటే ముందే విద్యార్థులు కేంద్రాలకు చేరుకున్నారు. వారికి కేటాయించిన గదులను హాల్ టికెట్ల వారీగా నోటీస్ బోర్డులపై అంటించగా విద్యార్థులు గుమిగూడి వేతుకులాడుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్షా కేంద్రాల ద్వారాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. విద్యార్థులతో పరీక్షా కేంద్రం వద్ద సందడి నెలకొంది.

## పదవ తరగతి పరీక్షల కేంద్రాల ను పరిశీలించిన తహసిల్దార్ జి శ్రీనివాసరావు.



తొర్రూరు మార్చ్ 14 (విజన్ ఆంధ్ర) తొర్రూరు మండలం లోని 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భం గా తొర్రూరు ప్రభుత్వ పాఠశాల నందు తాసిల్దార్ శ్రీనివాస్ రావు మండల గిర్దవర్ జిపిఓ ల తో కలిసి పరీక్ష కేంద్రం ను పరిశీలించి నారు. పరీక్ష కేంద్రాల లో విద్యార్థుల కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పరీక్షకేంద్రాలఅధికారులనుసిబ్బందినీకోరినారు. విద్యార్థులు కూడా పరీక్ష ల ను ప్రశ్నల ను క్షుణ్ణంగా చదివి వాటికి తగిన జవాబులు రాసి ఎలాంటి ఒత్తిడి కి లోను కాకుండా పిల్లలు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండాచూడాలనికోరారు. తల్లిదండ్రులు పిల్లలకు తగిన సూచనలు చేసి వారి భవిష్యత్తుకుబాటలు వేయాలని అన్నారు. పైచదువులుచదువుకునేటందుకు ఇది ఒకమైలురాయిఅని విద్యార్థిని విద్యార్థులు గుర్తించుకోవాలని తెలిపినారు.

## చౌటకూర్ మండలంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు 100% హాజరు..

### - 430 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు

చౌటకూర్ మార్చి 14( విజన్ ఆంధ్ర) :- చౌటకూర్ మండలంలోని పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అద్భుతమైన హాజరు నమోదైంది. శనివారం జరిగిన పరీక్షల్లో మొత్తం 430 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఏకైక మంది కూడా లోపించలేదని మండల విద్యాధికారి అనురాధ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమాధానపత్రాలు రాశారని ఆమె పేర్కొన్నారు. “విద్యార్థుల భవిష్యత్తుకు ఇది మంచి ఆస్థానమే. పరీక్షలు సజావుగా జరిగాయి” అని అనురాధ చెప్పారు. ఈ మండలంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అందరూ ఈ సందర్భంలో సంతోషంగా ఉన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత విద్యార్థులు సంతోషంగా కేంద్రాల నుంచి బయటకు వచ్చారు.

# లింగాపురంపాడులో శ్రీ కోదండరామ విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ పొదెం వీరయ్య

చర్ల, మార్చి 14 (విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని లింగాపురంపాడు గ్రామంలో శనివారం శ్రీ కోదండ రాములవారి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ (టి ఎస్ ఎఫ్ డి సి) చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్టా కార్యక్రమానికి వెళ్లే ముందు, చర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్న పొదెం వీరయ్య, అక్కడ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశమై స్థానిక అంశాలపై చర్చించారు. అనంతరం నాయకులు, ప్రజలతో కలిసి లింగాపురంపాడు చేరుకున్న ఆయన, కోదండరామ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పొదెం వీరయ్య స్వయంగా ప్రారంభించారు. ఈ వేడుకలో మండల పార్టీ అధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ, జవ్వాది రవి, చీమకుర్తి భద్రం పాల్గొన్నారు. అలాగే



సర్పంచ్‌లు పూజారి సామ్రాజ్యం, గుగులోత్ మంగ, కాపుల కృష్ణతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్, మెడిచర్ల కుమార్, శివ, నాయుడు, వరప్రసాద్, రాయుడు, గుండేపూడి భాస్కర్ రావు, పెద్ది రెడ్డి, పండు, రవికాంత్, నరేష్ పాల్గొన్నారు.
భద్రాచలం నుండి సీనియర్ నాయకులు తమ్మల్ల వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లాపూడి వరుణ్, చిట్టిబాబు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, భక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# వేములవాడలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వేములవాడ ఆర్ సి మార్చి 14 (విజన్ ఆంధ్ర) : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మరియు వేములవాడ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో నడుస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసే దిశగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ పెంటల మహేష్, వేములవాడ నియోజకవర్గ నాయకులు నేరెళ్ళ నరేష్ గౌడ్, కొలగాని చందు, పవన్, చింతపంటి సాయికృష్ణ, ఎడెల్లి హర్షక్, మెడిశెట్టి రోహిత్, శ్రవణ్, సాయి కిరణ్, దుమాల మనోజ్, షాదుల్ల, కామని ప్రశాంత్, పవన్ కళ్యాణ్ అభిమానులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మర్పల్లిలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

- **తొలిరోజు 100 శాతం హాజరు**
- **పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎంఈఓ అశోక్**

మర్పల్లి మార్చ్ 14 (విజన్ ఆంధ్ర): వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు విద్యార్థులందరూ హాజరయ్యారని మండల విద్యాధికారి అశోక్ తెలిపారు. మండలంలోని రెండు పరీక్షా కేంద్రాలను ఆయన స్వయంగా తనిఖీ చేసి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. జడ్పీహెచ్ఎస్ మర్పల్లి కలాన్ కేంద్రంలో 240 మంది, జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం కేంద్రంలో 211 మంది చొప్పున.. మొత్తం 451 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, అందరూ హాజరయ్యారని వెల్లడించారు. ఎవరూ గైర్హాజరు కాలేదని, వంద శాతం హాజరు నమోదు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ నిర్ణీత సమయానికి కేంద్రాలకు చేరుకున్నారని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గదుల్లో ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యంతో పాటు తాగునీటి వసతిని



పకడ్బందీగా ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ వివరించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాస్తున్నారని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని చెప్పారు. అధికారులు, ఇన్విజిలేటర్లు నిబంధనల ప్రకారం విధులు నిర్వహిస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.

# ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ...

విజన్ ఆంధ్ర ( శంకరపట్నం మార్చ్ 14) ప్రతి ఏటా రంజాన్ పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించే ముస్లింలకు రంజాన్ తోఫా ను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వము రంజాన్ తోఫా గా నూతన వస్త్రాలను అందజేయడం జరిగిందని, మండలంలోని పలు గ్రామాలకు చెందిన పేద కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే సురేఖ, ఆర్ ఐ లు రాములు, ప్రత్యూష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపుగొని బసవయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మెట్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ గొట్టే మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, సంతోష్, మహేష్ షాకీర్, ముస్లిం మజీద్ ఈద్గా కమిటీ అధ్యక్షులు, ముస్లింలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు మండల స్థాయి ఎంపికలు

**-ఈ నెల16న నిర్వహణ**

**-ప్రతిభ కనబరిచిన 4వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో ఎంపిక**

**- విద్యాశాఖ అధికారి వి సత్యనారాయణ**

నడిగూడెం, మార్చి 14 ( విజన్ ఆంధ్ర ): తెలంగాణ రాష్ట్రంలోని హకంపేట,ఆదిలాబాద్, కరీంనగర్ మరియు హన్మకొండలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్స్‌లో 4వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన మండల స్థాయి ఎంపికలు ఈ నెల 16వ తేదీన నడిగూడెం మండల కేంద్రంలో నిర్వహించ నున్నట్లు
మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) వనం సత్యనారాయణ తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ ఎంపికలు జరగనున్నాయి. మొత్తం తొమ్మిది క్రీడా అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ నెల 28వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే జిల్లాస్థాయి ఎంపికలకు పంపించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న వారు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు రోగ నిరోధక టీకాలు



నడిగూడెం,మార్చి 14 (విజన్ ఆంధ్ర) : మండల పరిధిలోగల చెన్నకేశవపురం గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు రోగ నిరోధక టీకాలను శుక్రవారం రోజు గ్రామ సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య, వార్డు సభ్యులు పప్పులఉపేందర్, ఆర్ఎంపీ డాక్టర్ కొత్త ఉపేందర్,ఏఎన్ఎం గీత, ఆశా వర్కర్ శుక్లావతి, అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ తదితరులుపాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు

ముత్తారం,మార్చి 14(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ కోదండ రామాలయంలో ఘనంగా బ్రహ్మోత్సవల కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని రామాలయంలో బ్రహ్మోత్సవ కార్యక్రమం లో శాంతి కళ్యాణం,హోమం నిర్వహించారు.అనంతరం భోజనాల కార్యక్రమం నిర్వయించారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సింగల్ చైర్మన్ గుజ్జుల రాజు రెడ్డి,ఉప సర్పంచ్ రాజా కుమార్,రమేష్,సారయ్య,మధునయ్య,రాజ బాబు, రవి, బుచ్చయ్య,కొమురయ్య గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతకు పునర్వైభవం

**లింగాపురంపాడులో కన్నులపండువగా శ్రీ సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ**

**పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ - తెల్లం వెంకట్రావు**



చర్ల, మార్చి 14 (విజన్ ఆంధ్ర): చర్ల మండలంలోని లింగాపురంపాడు గ్రామం నేడు భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరై, ఆధ్యాత్మిక శోభను పెంచారు. ప్రతిష్ఠాపన సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం జరిగిన హోమ క్రతువుల్లో, ప్రత్యేక పూజల్లో పాల్గొని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పురాతన ఆలయాల పునరుద్ధరణతో పాటు, అర్చకుల సంక్షేమం కోసం ప్రభుత్వం 'ధూప దీప నైవేద్య' పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. దీని ద్వారా చిన్న చిన్న ఆలయాలకు కూడా ఆర్థిక తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.
దేవాలయ భూముల పరిరక్షణ: ఆలయాల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, సమాజ బాధ్యత కూడా అని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా దేవాలయాలకు చెందిన మాన్యం భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుడిపై ఉందని పిలుపునిచ్చారు.
విగ్రహ ప్రతిష్ఠాపన నేపథ్యంలో గ్రామంలో కోలాటాలు, వేద మంత్రోచ్చారణలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, ప్రముఖ నాయకులు చీమలమర్రి మురళి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, ఆలయ ధర్మకర్తలు ముత్యాల నవీన్ కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ, గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదోతరగతి పరీక్షలు ప్రారంభం

మంగపేట మార్చి14; (విజన్ ఆంధ్ర) రిపోర్టర్ తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు నేటి నుంచి (మార్చి14 నుంచి ఏప్రిల్ 16 వరకు ) పరీక్షలు నిర్వహించబడతాయి. శనివారం నుండి మండల కేంద్రంలోని కమలాపురం, మంగపేట, రాజుపేట ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉదయమే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు మొదటి రోజు కావడంతో పిల్లల కన్న తల్లిదండ్రులకు ఎక్కువగా భయం మొదలైంది పిల్లలకు పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని దేవున్ని ప్రార్థిస్తున్నారు. మరోవైపు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచర్లు విద్యార్థులకు పరీక్షలు జాగ్రత్తగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు బీరువాలు బహుకరణ



నడిగూడెం,మార్చి 13 ( విజన్ ఆంధ్ర ): మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెండు బీరువాలను స్థానిక, విశ్రాంత ఉపాధ్యాయులు పందిరి వెంకటరెడ్డి వారి తల్లి దండ్రులైన పెదరామచంద్రారెడ్డి, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం బహుకరించారు.ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేశానని,ఈ పాఠశాలతో తన అనుబంధాన్ని వ్యక్త పరిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మసరం శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయులు దాత వెంకట్ రెడ్డి ని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, మిరాజుద్దీన్,యం డి మౌలాన, కత్తి వెంకటేశ్వర్లు, అహల్యాదేవి, బి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, నవీన్, పర్వతాలు,లలిత తదితరులు పాల్గొన్నారు.

# మొరం కోసం దశాబ్ది సంపద వనాలు ధ్వంసం

*పట్టించుకోని అధికారులు*

నడిగూడెం, మార్చి 14 ( విజన్ ఆంధ్ర ): ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి పెంచిన దశాబ్ది సంపద వనాలు కొంతమంది స్వార్థపరుల దాహానికి బలవుతున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున నాటిన చెట్లను మొరం కోసం నిర్దాక్షిణ్యంగా ధ్వంసం చేస్తుండగా సంబంధిత అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.
కాల్వకట్టలపై సంపద వనాలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి గట్టి బందోబస్తు చేసినప్పటికీ, కొందరు అక్రమార్కులు ఫెన్సింగ్ పిల్లర్లను తొలగించి భారీగా మట్టిని, మొరాన్ని తరలిస్తున్నారు. వేల ట్రిప్పులుగా మట్టిని తరలిస్తూ చెట్లను పక్కకు నెట్టి ధ్వంసం చేస్తున్నప్పటికీ ఎన్ఎస్పీ అధికారులు గానీ, ఇతర శాఖల



అధికారులు గానీ పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఈ సంపద వనాలను అభివృద్ధి చేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్వయంగా రెండు మార్లు వనాలను సందర్శించి మొక్కలకు నీరు పోయడం లేదని అధికారులను మందలించిన సందర్భాలు కూడా ఉన్నాయి. కాల్వకట్టలపై నాటిన మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా నీరు పోసి పెంచాలని కూడా ఆదేశాలు ఇచ్చారు. ఆ మొక్కలు నేడు పెద్ద చెట్లుగా మారుతున్న సమయంలోనే వాటిని అక్రమ మట్టి తవ్వకాల కోసం ధ్వంసం చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.
గత నెలలో ఇదే ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలిస్తుండగా పోలీసులు రెండు జెసిబిలను, నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అయినప్పటికీ అక్రమ మట్టి తవ్వకాలు మాత్రం నిర్విరామంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.
లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను కూడా తొలగించి నిర్భయంగా మట్టి తరలిస్తున్న ఘటనలు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయా అనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. సంపద వనాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు మౌనం వీడకపోతే పర్యావరణానికి భారీ నష్టం తప్పదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇందుర్తి గ్రామంలో శ్రీ గణపతి సమేత పార్వతి మాత ఆరో వార్షికోత్సవ వేడుకలు



మర్రిగూడ మార్చి 14 విజన్ ఆంధ్ర : ఇందుర్తి గ్రామంలో శ్రీ గణపతి సమేత పార్వతి మాత ఆలయానికి సంబంధించిన ఆరో వార్షికోత్సవ వేడుకలు ఈరోజు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తి భావంతో నిర్వహించారు. తదనంతరం వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య హోమ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి వేడుకలను విజయవంతం చేశారు.

# మొదటి రోజు గాదిగూడలో పదో తరగతి పరీక్ష ప్రశాంతం



గాదిగూడ,మార్చి 14;(విజన్ ఆంధ్ర): 2025బి2026 విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షలు శనివారం గాదిగూడ మండలకేంద్రంలో మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి.ఉదయం గాదిగూడ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం ఒక పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు.గాదిగూడ ప్రభుత్వం ఆశ్రమం పాఠశాల పరీక్ష కేంద్రంలో 161 మంది విద్యార్థులు హాజరై 10 పరీక్ష రాస్తున్నాట్లు ఎంఈఓ రమేష్ తెలిపారు.పదోతరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఎస్ఐ ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

# పెన్‌పహాడ్‌లో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

పెన్‌పహాడ్, మార్చి 14( విజన్ ఆంధ్ర) : మండల కేంద్రంలో పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం అత్యంత పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు తెలుగు పరీక్షకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరవగా, తహసీల్దార్ ధారావత్ లాలు నాయక్, ఎంపీడీవో జానయ్య, ఎస్సై గోపికృష్ణ పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. విద్యార్థులకు తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులతో పాటు, అత్యవసర చికిత్స కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఎస్సై ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించడంతో మొదటి రోజు పరీక్ష ఎటువంటి ఆటంకాలు లేకుండా సాఫీగా ముగిసింది.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

మందమర్రి,మార్చి 14(విజన్ ఆంధ్ర) మందమర్రి ఇల్లందు క్లబ్‌లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మందమర్రి ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్ శ్రీవాణి రాధాకృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు,జిఎం మాట్లాడుతూ ?మహిళలకు తగిన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో మగవారికి ధీటుగా రాణిస్తారని అభిప్రాయపడ్డారు.
?దేశంలోని అత్యున్నత పదవుల నుంచి భూగర్భ గనుల వరకు మహిళలు తమ సత్తా చాటుతున్నారని జిఎం కొనియాడారు.సింగరేణిలో మహిళా కార్మికులకు రక్షణ, కనీస వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం క్రీడా పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలు,బహుమతులు అందజేశారు.మహిళా ఉద్యోగులు, సేవా సభ్యులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ



అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, సీఎంఓఏఐ అధ్యక్షులు రమేష్, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ సరిత, లేడీస్ క్లబ్ ట్రెజరర్ కవిత, సేవా సభ్యులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# హైటెక్ మోసం

**-దిగుబడి రాని మొక్కజొన్న**

**-మక్కరైతుల ఆశలు ముక్కలు**

**-మొక్కజొన్న రైతు కంట కన్నీరు**

వాజేడు,మార్చి14(విజన్ ఆంధ్ర): అన్నదాతలు ఎండనకా, వాననకా, రాత్రనకా, పగలనకా, పురుగనకా, పుట్టనకా ఆరుకాలం కష్టపడి పండించిన పంట ఏదో ఒక రూపంలో మోసపోతూనే ఉన్నారు. వాజేడు మండలంలో హైటెక్ మొక్కజొన్న సీట్ ఆర్గనైజర్లు మోసలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని మొక్కజొన్న రైతులు ఆరోపిస్తున్నారు. సీడ్ ఆర్గనైజర్లు నాసిరకం మొక్కజొన్న విత్తనాలను సరఫరా చేసి రైతులను మోసం చేస్తున్నారని అధిక దిగుబడి ఆశ చూపి తక్కువ నాణ్యత గల విత్తనాలు ఇవ్వడం వల్ల తమ పంట దిగుబడి రావట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి 3టన్నులు దిగుబడి వస్తుందని మాయమాటలు చెప్పి సీడ్ మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి, పెట్టుబడి ఎరచూపి పంట చేయించారని రైతులు ఆరోపిస్తున్నారు. పంట చేతికి వచ్చే దశలో నాసిరకం విత్తనాలు కావడంతో కంకులు సరిగ్గా రాకపోవడంతో ఎకరానికి టన్ను నుండి టన్నున్నర మాత్రమే వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న జల్లు పీకే సమయంలో తమతో బాండ్ పేపర్ల మీద సంతకాలు పెట్టించుకున్నారని.. ఎందుకు పెట్టించుకున్నారో.. కూడా మాకు తెలియదని రైతులు ఆరోపిస్తున్నారు. ఆర్గనైజర్ చెప్పిన దానికంటే దిగుబడి రాని పక్షంలో తమకు సంబంధం లేదనే రీతిలో వ్యవహరిస్తున్నారని తెలిపారు. మమ్మల్ని ఆర్గనైజర్లు మోసం చేయడానికి చూస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు తమ కష్టం అంతా వృథా అవుతుందని బ్రతకడం కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైటెక్ మొక్కజొన్న మోసాలను పాలకులు, అధికారులు





నిరోధించాలని రైతులు అంటున్నారు. ఎంతో శ్రమించి సాగు చేసిన రైతులకు నిరాశే మిగులుతుందని వాపోతున్నారు. హైటెక్ సీడ్ ఆర్గనైజర్ల మోసాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పాలకులు పట్టించుకోని తమకు న్యాయం చేయాలని మొక్కజొన్న రైతులు కోరుతున్నారు

మెట్టిపల్లి గోపాల్
పెద్దగొల్లగూడెం గ్రామం
హైటెక్ మొక్కజొన్న రైతు

నేను ప్రతి సంవత్సరం 6 ఎకరాలు మిర్చి సాగు చేసే వాడినని కానీ ఈ సంవత్సరం మొక్కజొన్న వేస్తే లాభాలు వస్తాయని ఆశతో హైటెక్ మొక్కజొన్న చింతూరు గ్రామంలో 6ఎకరాలు, గొల్లగూడెం గ్రామంలో 4ఎకరాలు సాగు చేశాను. పంట చేతికి వచ్చే దశలో నాసిరకం విత్తనాలు కావడంతో కంకులు సరిగ్గా రాకపోవడంతో ఎకరానికి ఒక టన్ను నుండి టన్నున్నర మాత్రమే వచ్చే అవకాశం ఉంది. దీంతో నా కష్టం అంతా వృథా అవుతుంది. పాలకులు, అధికారులు నాకు తగిన నష్టపరిహారం ఇప్పించి న్యాయం చేయాలి

# పనులు నాణ్యతతో చేయాలి

**–డిఈ సురేంద్రబాబు**



అనంతపురం టౌన్ మార్చి 14 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్టీసీ పరిధిలో జరుగుతున్న వివిధ సివిల్ (ప్రజల సౌకర్యార్థం కొరకు) పనులు నాణ్యతతో కూడిన పనులను చేపట్టాలని ఆర్టీసీ ఉప కార్య నిర్వాహక ఇంజనీరు (డిఈ) సురేంద్రబాబు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ జరుగుతున్న ఈ పనులు ప్రజలకు ప్రయాణికులకు ఉపయోగపడే రీతిగా చేపడుతున్నామని ఈ పనులు వీలైనంత తొందరలో పూర్తిచేసి జిల్లా ప్రజలకు అంకితం చేస్తామని సురేంద్రబాబు తెలిపారు. కాంట్రాక్టర్లు ఈ సివిల్ పనులలో ఎక్కడైనా నాణ్యత లోపించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని డిఈ స్పష్టం చేశారు. అయితే అనంతపురం జిల్లా కేంద్ర ఆర్టీసీ బస్టాండ్ లో కూడా పనులు జరుగుతున్న నేపథ్యంలో గుత్తేదారులు పాత సామగ్రి ని ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ పనులపై మరింత పూర్తి సమాచార వివరాలతో మరో కథనంలో పాఠకుల ముందు ఉంచుతామని సవినయంగా తెలియజేస్తున్నాము.

**23, 16 వార్డుల్లో ప్రజాపాలన**

# ప్రగతి ప్రణాళిక

**పాల్గొన్న ఎమ్మెల్యే గడ్డం వినోద్**

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 14 విజన్ ఆంధ్ర : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలోశనివారం బెల్లంపల్లి పట్టణంలోని 23వ 16వ వార్డుల్లో డ్రైనేజ్ పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పరిశీలించారు.
పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు మున్సిపల్ అధికారులు సిబ్బంది నిరంతరం పనిచేయాలని ఆయన సూచించారు.
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక వార్డుల కౌన్సిలర్ జంగం కల్పన, మత్తమర్రి రాజమల్లు, పలువురు కౌన్సిలర్లు,నాయకులు మున్సిపల్ అధికారులు, సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.



## మొక్కల సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు

### సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్

మల్హర్, మార్చి 14 విజన్ ఆంధ్ర : ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం మండలంలోని చిన్నతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో వన మహోత్సవశీ నర్సరీని సర్పంచ్ గడ్డం క్రాంతి రణదేవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు రెండు పూటలా మొక్కలకి నీరు పట్టించి మొక్కలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ తో పాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై మూడు రోజులపాటు సెమినార్

### ఆహ్వానం అందుకున్న ఆర్టీఐ జిల్లా కోకన్వీనర్ కుమార్ యాదవ్



మల్హర్, మార్చి 14 విజన్ ఆంధ్ర : హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 25,డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ కేంద్రంలో ఈ నెల 16,17,18 మూడు రోజులపాటు ప్రభుత్వ పథకాలపై (వర్క్ షాప్) సెమినార్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్జీవోల పాత్ర ఉన్నందున యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ క్యాంపియన్ తెలంగాణ ద్వారా ఆర్టీఐ కాటారం డివిజన్ ఇంచార్జి,భూపాలపల్లి జిల్లా కోకన్వీర్ చింతల కుమార్ యాదవ్, కు ఆహ్వానం అందుకున్నారు. మూడు రోజులపాటు నిర్వహించే సెమినార్ కు ఎంపికైనట్లుగా రాష్ట్ర ఆర్గనైజర్ యం. వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వర్క్ షాప్ ప్యాకల్టీలచే నిర్వహించునట్లుగా తెలిపారు.

### ప్రమాదాన్ని గుర్తించి రక్షణ కల్పించిన భూక్య మహేష్..

సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర) సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో ట్రాన్స్ఫారం చుట్టూ ఎటువంటి రక్షణ కవచం లేకపోవడంతో ఇట్టి విషయాన్ని వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు భూక్య మహేష్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే తన సొంత నిధులతో చుట్టూ రక్షణ కవచాన్ని ఏర్పాటు చేశారు. వార్డ్ ప్రజలు అతనిని అభినందించారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి అండగా నిలిచిన చిన్ననాటి స్నేహితులు

విజన్ ఆంధ్ర : హుజురాబాద్ (మార్చి 14) ఫైల్ నెంబర్ 1 : సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామానికి చెందిన సర్దన శ్రీధర్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందిగా ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీధర్ బాల్య స్నేహితులు స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచారు. స్నేహితుడు కేవలం సుఖాల్లోనే కాదు కష్టాల్లో కూడా తోడుకుంటారాని నిరూపించారు. మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. ఈ నేపథ్యంలో శ్రీధర్ చిన్ననాటి మిత్రులు 1990-2000 పదో తరగతి విద్యార్థులు శ్రీధర్ కుటుంబానికి శనివారం రోజున 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి స్నేహబంధాన్ని చాటారు. కలిసిమెలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితులు సహాయాన్ని అందించగా తన బాల్య మిత్రులకు శ్రీధర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి స్నేహ బంధాన్ని చూసి అమ్మనగుర్తి గ్రామ ప్రజలు శ్రీధర్ స్నేహితులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బొమ్మకల్ పూర్వ విద్యార్థులు 1990-2000 విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

## సర్పంచ్ కొల్లు పుల్లమ్మ



చిలుకూరు మార్చి 14 :( విజన్ ఆంధ్ర) : గ్రామం అభివృద్ధి మా లక్ష్యం అని సర్పంచ్ కొల్లు పుల్లమ్మ అన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కొల్లు పుల్లమ్మ పాల్గొని చిలుకూరు మండల కేంద్రంలో మొదటి వార్డు లో గత వారం రోజులుగా గ్రామపంచాయతీ వాటర్ పైపులు జామ్ అయ్యి నీరు రాకపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడడంతో సమస్య ను గుర్తించి సిబ్బంది ద్వారా వల్లపు శీను ఇంటి దగ్గర నుండి కట్టే కోల నాగేశ్వరావు ఇంటిదగ్గర వరకు పైపులను తొలగించి వాటి స్థానంలో కొత్త పైపులను అమర్చి వార్డులో నీటి సమస్య లేకుండా పరిష్కరించి నల్లాల ద్వారా నీటిని విడుదల చేశారు. దీనితో గ్రామ ప్రజలు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కొల్లు నాగయ్య,వల్లపు నాగరాజు, గుండు శీను, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

### - విద్యార్థులకు శుభాశీస్సులు అందజేసిన సర్పంచ్ టోని



కారేపల్లి,మార్చి 14(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి.సింగరేణి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి ప్రతాప్ (టోనీ) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వద్దకు చేరుకొని,పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.తొలి రోజు జెడ్ పి హెచ్ ఎస్ కారేపల్లి,కోమట్ల గూడెం, తెలంగాణ మోడల్ స్కూల్ మూడు కేంద్రాలలో మొత్తం 581 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరు కావడంతో నూటికి నూరు శాతం విద్యార్థుల హాజరు నమోదయింది.ఈ సందర్భంగా ఎంఈఓ దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ ఒత్తిడికిలోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించామన్నారు.

## చేవెళ్ల మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తాం: ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల,మార్చి 14 (విజన్ ఆంధ్ర): చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి మరిన్ని నిధులు వచ్చేలా ప్రయత్నిస్తాం అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య తెలిపారు. చేవెళ్ల మున్సిపల్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి బడ్జెట్ సమావేశం శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బడ్జెట్ ప్రతిపాదనలపై చర్చించారు. మున్సిపాలిటీకి పన్నుల రూపంలో ఏడాదికి సుమారు రూ.10 కోట్లు 2 లక్షల 90 వేల ఆదాయం ఉంటుందని అంచనా వేశారు. అందు బాటులో ఉన్న నిధులను అవసరాలకు అనుగుణంగా వినియోగించి పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని వార్డుల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులకు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మాదారం అంగన్వాడీలో అక్షరాభ్యాసం

కారేపల్లి,మార్చి 14 (విజన్ ఆంధ్ర) : అంగన్వాడీలోనే పిల్లలకు సమతూకంతో కూడిన పౌష్టికాహారం లభిస్తుందని మాదారం ఎంపిటిసి బాగం రూప నాగేశ్వరరావు,సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ లు అన్నారు. శనివారం మండల పరిధిలోని మాదారం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువులకు తొలిమెట్టు అయినా అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించడం ఉపాధ్యాయుల ప్రధాన విధి అని అన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో రాణించాలంటే దానికి తగిన విధంగా మంచి పౌష్టికా ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. ఎప్పటికీ తమ వంతు సహకారం అంగన్వాడి అభివృద్ధి కృషి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టీచర్ అనంతమ్మ,వార్డ్ మెంబర్లు అజ్మీర శారద,అజ్మీర రజిని,భారతి,అజ్మీర బాలాజీ చాగంటి ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు..

## మండలాల్లో గ్యాస్ ఏజెన్సీల్లో అధికారుల ఆకస్మిక తనిఖీలు




నిర్మల్ జిల్లా, మార్చి 14,(విజన్ ఆంధ్రా); జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు శనివారం మండలాల్లో అధికారులు గ్యాస్ ఏజెన్సీలలో ఆకస్మిక తనిఖీలు చేశారు. తహసిల్దార్లు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ఏజెన్సీలలో తనిఖీలు చేశారు.

ఆయా మండలాల్లో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయాల్లో గల స్టాక్, అమ్మకానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేశారు. అన్ని రకాల రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. గోదాములలో గల సిలిండర్లను పరిశీలించారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితులలో సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించవద్దని ఆదేశించారు. ప్రజల అవసరాల మేరకు సిలిండర్లను అందించాలని పేర్కొన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ లో అమ్మిన, పక్కదారి పట్టించిన, కృత్రిమ కొరత సృష్టించిన, కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్ల కొనుగోలు కొరకు వచ్చిన ప్రజలతో పలువురు అధికారులు మాట్లాడుతూ, జిల్లాలో గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, తగినంత స్టాక్ అందుబాటులో ఉందని, ప్రజల అవసరాల మేరకు సిలిండర్లను అందిస్తామని వారికి తెలిపారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో గ్యాస్ సిలిండర్ల విషయంలో భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని వివరించారు.



## వైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి వార కళ్యాణం

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 14, (విజన్ ఆంధ్ర) : చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణం వేద మంత్రోచ్చరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ గ్రామాలు, పట్టణాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు రామోజు భాస్కర చారి వసంత, పుండ్రు దయాకర్ రెడ్డి శ్రీలత, నోముల వేణుగోపాల్ రెడ్డి కౌసల్య ల సహకారంతో అన్నదాన వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈవో లక్ష్మీ ప్రసన్న, ధర్మకర్తలు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది మోహన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎన్ కళాశాలలో చిప్ డిజైన్ సెంటర్ ప్రారంభం




ఇబ్రహీంపట్నం, మార్చి 14 (విజన్ ఆంధ్ర ) : కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇండియా సెమీకండక్టర్ మిషన్‌కు అనుగుణంగా ఏవీఎన్ కళాశాలలో చిప్ డిజైన్ సెంటర్‌ను ఐఎస్ఆర్ఓ – ఏడీఆర్ఐఎన్ శాస్త్రవేత్త డా. విజేందర్ బుసిరెడ్డి శనివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత భవిష్యత్తుకు కృత్రిమ మేధస్సు (ూ×) మరియు సెమీకండక్టర్ టెక్నాలజీ యొక్క అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. మరో కార్యక్రమంలో డా. విజేందర్ బుసిరెడ్డి అంతరిక్ష అన్వేషణలో ూ× యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. పి. నాగేశ్వర రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా. షేక్ అబ్దుల్ నబీ, ఆర్డీ విభాగాధిపతి డా. జి. ధనలక్ష్మి, హెచ్ఓడీలు, ఆర్డీ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు :



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 14: కెపిహెచ్‌బి కాలనీ 5 వ ఫేస్ రాష్ట్ర జనసేన పార్టీ కార్యాలయం లో 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జనరల్ సెక్రెటరీ తాళ్లూరి రాము, ప్రచార కమిటీ కార్యదర్శి ఆర్కే సాగర్,రాష్ట్ర నేతలు రాధారం రాజలింగం ,సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని జనసేన నాయకులు, వీర మహిళల సమక్షం లో పార్టీ జండా ఆవిష్కరించి స్వీట్స్ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో 2014లో పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ నీ ప్రారంభించామని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలందరూ జనసేన పార్టీ వైపు చూసే విధంగా పవన్ కళ్యాణ్ విధానాలు ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా ముందుకు వెళుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వివిధ జిల్లా, గ్రేటర్ హైదరాబాద్ మరియు సైబరాబాద్ కార్పొరేషన్ డివిజన్ జనసేన నాయకులు,వీర మహిళలు పాల్గొన్నారు.

## బైకు డి స్వల్ప గాయాలతో బయటపడ్డ మురళి (విజన్ ఆంధ్ర )రిపోర్టర్

చిన్న శంకరం పేట మండల కేంద్రంలో ఈరోజు చేగుంట మెదక్ రోడ్డుపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్ దగ్గర బైక్ డి కొట్టి పారారైన గుర్తుతెలియని వ్యక్తి స్వల్ప గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న (విజన్ ఆంధ్ర ) రిపోర్టర్ మురళి విషం స్థానిక పోలీసులకు సమాచారం అందించారు గాయపడిన వ్యక్తి రుద్రారం గ్రామానికి చెందిన మురళి తోటి రిపోర్టర్లు దేవరాజ్ ఆంజనేయులు గౌడ్ కర సత్తయ్య ఆసుపత్రిలో విషయాలు అడిగి తెలుసుకున్నారు



# క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

### క్రైస్తవ సమాజానికి పాటుపడుతున్న దీపక్ జాన్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్

ఇబ్రహీంపట్నం, మార్చి 14 (విజన్ ఆంధ్ర ) : క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఐసీపీసీ చైర్మన్ రెవ.కె.దినాకర్, ఐయంపీసీ చైర్మన్ రెవ్.డి.కరుణాకర్, అసెంబ్లీ కోఆర్డినేటర్ పాస్టర్ ఎం.విక్టర్ సన్నుత్, తదితరులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఐసీపీసీలో ఉన్న సమస్యలు, ముఖ్యంగా గ్రేవియార్డ్స్‌కు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ దీపక్ జాన్ సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. క్రైస్తవ సమాజ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని ఆయన వివరించారు. బీద విద్యార్థులకు స్టైఫండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, ఉపాధి కోసం లోన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ ఉన్న ప్రతి చర్చికి చర్చి అలంకరణ కోసం రూ.30 వేలు, క్రిస్మస్ సందర్భంగా లవ్ ఫీస్ట్ నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీసీ సర్టిఫికెట్ పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొనే వారికి స్వయంగా రెవిన్యూ అధికారులతో మాట్లాడి సర్టిఫికెట్లు అందేలా సహాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. క్రైస్తవులపై లేదా చర్చిలపై దాడులు జరిగితే పోలీస్ యంత్రాంగంతో సమన్వయం చేసి సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సమస్యలతో వచ్చే ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా స్వాగతించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా రాబోయే రెండు మూడు నెలల్లో జీఓ జారీ చేసి అర్హులైన పేద క్రైస్తవులకు వ్యాపారం ప్రారంభించేందుకు రూ.50 వేలు ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే ప్రయాణ సౌకర్యం కోసం ఎలక్ట్రిక్ స్కూటర్లు, పాస్టర్లకు నెలసరి వేతనం అందించే అంశాలపై కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. వచ్చే రెండేళ్లలో క్రైస్తవుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద క్రైస్తవులను ఆర్థికంగా బలపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీపీసీ అధ్యక్షులు రెవ.కె.దినాకర్ మాట్లాడుతూ.. క్రైస్తవ సమాజ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేస్తున్న క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్ క్రైస్తవులకు ఒక దీపం, దిక్సూచి వంటివారని అభినందించారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత పదవులు చేపట్టి పేద క్రైస్తవులకు మరిన్ని సేవలు అందించాలని దేవునికి ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీపీసీ కార్యదర్శి రెవ.ఆర్.దేవకుమార్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



రేగొండ మార్చి 14 (విజన్ ఆంధ్ర) జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పోలీస్ స్టేషన్ కి నూతన గాను ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఐ. సుధాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేగొండ మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ-రవి,మాజీ ఎంపిటిసి పట్టెం శంకర్,రంగయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,దమ్మన్నపేట ఉపసర్పంచ్డగ్రామ శాఖ అధ్యక్షులు చుక్క జనార్ధన్, నడిపెల్లి చక్రిదర్ రావు, ఎండి షాబిర్, నువ్వు నూనె రాజ్ కుమార్,కాంగ్రెస్ యూత్ నాయకులు కొమర్రాజు భాస్కర్,పున్నం సాయి తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించడా నికి విచ్చేసిన వైయస్ అవినాష్ రెడ్డి



కడప, మార్చి 14 (విజన్ ఆంధ్ర) కడప జిల్లాలోని వేంపల్లె లో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించడా నికి విచ్చేసిన వైయస్ అవినాష్ రెడ్డికి ఆలయ కమిటీ మెంబర్లు అర్చకులు ఘన స్వాగతం పలికారు అనంతరం ప్రత్యేక పూజలు చేచి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అనంతరం పులివెందుల లోని విశ్వశాంతి భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి ఉద్ఘటన వేడుకల్లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైఎస్ ప్రమీలమ్మ, చంద్రఓబుల్ రెడ్డి రాజయోగిని జయంతి, బ్రహ్మకుమారీలు తదితరులు పాల్గొన్నారు

# పురపాలక సంఘ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 4 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో కోలాటాలు ఆడుతూ మహిళలు,ప్రజలు నృత్యాలు చేస్తూ హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్బంగా మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి మున్సిపల్ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మరియు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ప్రజల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అనంతరం ఎరువు ఎల్లమ్మ చెరువు కట్టపై వెళ్లి పెద్ద ఎత్తున చెరువు కట్టపై హోలీ సంబరాలు నిర్వహించారు. ఒకరినొకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్పర్సన్ ధనలక్ష్మి వైస్ చైర్పర్సన్ పద్మ హోలీ, కమిషనర్ టి మల్లికార్జున్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక చెరువు కట్టపై పట్టణంలోని వార్డులలో మహిళలు ప్రజలు హోలీ జరుపుకున్నారు. స్థానిక చెరువు కట్టపై పురపాలక సంఘ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రమేష్ బాబు వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం

## లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

## ప్రయాణికుల ప్రాంగణంలో ఆకలితో ఉన్నవారికి భోజనం పంపిణీ

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 14 మార్చి 2026 లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జూలూరి రమేష్ బాబు -- రాజేశ్వరి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం వద్ద నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పలువురు ప్రయాణికులు మరియు అవసరమైన వారికి భోజనం అందజేశారు.

ఈ సందర్భంగా జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాంగణం వద్ద ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని తెలిపారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ళపల్లి శ్రీధర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ప్రతినెలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ క్లబ్‌ను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

చార్టెడ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని లయన్స్ క్లబ్‌లలో కల్వకుర్తి క్లబ్ సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్ బాబు, చార్టెడ్ అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్, అధ్యక్షుడు చిగుళ్ళపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల గోపాల్, గుబ్బ కిషన్, శ్రీనివాసులు, ప్రకాష్ బాలకృష్ణ, దారమోని గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కానుకలు పంచడంతో ఈద్ సంబ్రమం

## - పుల్కల్ మైనారిటీలకు రమజాన్ పండుగ సందర్భంగా ఈద్ క తోఫా!

చౌటకూర్ మార్చి 14( విజన్ ఆంధ్ర) :- పుల్కల్ మండల ఈ రోజు శనివారం వివిధ గ్రామాలలో పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరపున ముస్లిం మైనారిటీలకు రమజాన్ పండగ సందర్భంగా ఈద్ క తోఫా (రంజాన్ కానుక) పుల్కల్ మండల మైనారిటీలకు అందించారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ మండల అధ్యక్షుడు జాహెద్, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఇమ్రాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, సీనియర్ నాయకులు అంజయ్య, శేఖర్, మైనారిటీ నాయకులు అమీర్, సమీర్, ఇంతియాజ్, ముజీబ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి బ్యాంకు చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించిన నారా భువనేశ్వరి

కడప, మార్చి14 (విజన్ ఆంధ్ర) ఎన్టీఆర్ ట్రస్ట్ 29 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర రాజధాని విజయవాడలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కడప జిల్లా డిసిసి బ్యాంకు చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా కడప డిసిసి బ్యాంకు చైర్మన్ ను నార భువనేశ్వరి ఘనంగా శాలువా కప్పి శాలువా కప్పి మెమెంటో, ప్రశంసా పత్రంతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ అధికారులు పాల్గొన్నారు



# భావితరాలకు భరోసా జనసేన : గాదె పృథ్వీ



స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 14, (విజన్ ఆంధ్ర) : భావితరాల భవిష్యత్తుకు భరోసా జనసేన పార్టీ అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వీ అన్నారు. పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం డివిజన్ కేంద్రంలోని ఛత్రపతి శివాజి చౌక్ వద్ద పార్టీ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో పృథ్వీ మాట్లాడుతూ అవినీతి రహిత పాలనే జనసేన నినాదమన్నారు. జనసేన నిజాయితీకి జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందని తెలిపారు. యువతను ఏకం చేస్తూ రాజకీయాల్లో మార్పుకై జనసేన కృషి చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నేతలు ఆమంచ సునీల్, మొహమ్మద్ రజాక్, కొలిపాక వంశీ కృష్ణ, రాజోజు రాజశేఖర్, మేడిద ప్రశాంత్ రెడ్డి, రాజోజు సాయి చరణ్, అక్కనపెల్లి సాయి, గాదె వినయ్, అంగిడి శ్రీనివాస్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# బి.మఠం మండల ఒబిసి అధ్యక్షులుగా సారె రామానాయుడు

బ్రహ్మంగారిమఠం,మార్చి . 14 (విజన్ ఆంధ్ర) బ్రహ్మంగారిమఠం మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా సారె రామ నాయుడును నియమించి నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాసులు తెలియజేశారు. బి.మటంలో శుక్రవారం ఆయన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బి.మఠం మండలంలో పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు కార్యకర్తలకు ఆయన సూచించారు.ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన సారె రామానాయుడుని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వెంకటనాయుడు,ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి,జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య,బి.మఠం మండల బిజెపి అధ్యక్షులు చంద్ర ఓబులరెడ్డి,బుస్సెట్టి సుధాకర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆసరా గోడ పత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల మార్చి 14 (విజన్ ఆంధ్ర) : ఈనెల 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్వకేట్ అసోసియేషన్ ఫర్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అండ్ అవేర్‌నెస్ (ఆసరా) సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన గోడపత్రికలను జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు తమ హక్కుల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కల్తీ ఆహారం, నకిలీ ఉత్పత్తులు, అన్యాయ వ్యాపార విధానాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వంతో పాటు సామాజిక సంస్థలు కూడా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, ఆసరా జిల్లా అధ్యక్షుడు రంగు భరత్, సంస్థ కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షుడు జగదీష్ పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి మోహన్ రెడ్డి గారి దశ దిన కర్మకు హాజరైన మాజీ జెడ్పిటిసి దంపతులు

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 14( విజన్ ఆంధ్ర )
ఈరోజు బూర్గంపాడు మండలం సారపాక గ్రామ పంచాయతీలో గల "కోమటిరెడ్డి మోహన్ రెడ్డి" గారి దశ దిన కర్మకు హాజరైన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన బూర్గంపాడు మండల మాజీ జడ్పీటీసీ "కామిరెడ్డి శ్రీలత – రామ కొండారెడ్డి" గారి దంపతులు, వారితో పాటు బూర్గంపాడు మండల దీ=వా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ గారు, తాళ్ళగొమ్మూరు సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీను, నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లకోటి పూర్ణ చందర్, టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మి చైతన్య రెడ్డి, బెజ్జంకి కనక చారి, కర్రి రాజేంద్రప్రసాద్, మువ్వ వెంకటేశ్వర్లు, పంగి సురేష్, సట్టు ఆంజనేయులు, దాసరి మోహన్, సానికొమ్ము రామచంద్ర రెడ్డి, యారం వెంకటరెడ్డి, మరియు గ్రామ పెద్దలు బంధుమిత్రులు, మహిళలు తదితరులు నివాళు లర్పించారు

## ఔషధ గుణాలు ఉన్న మొక్కలు నాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

గంభీరావుపేట మార్చి 14 విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజాప్రాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజున కాలేజీ యొక్క బొటానికల్ గార్డెన్లో ఔషధ గుణాలు మరియు స్థానికంగా పెరిగే మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఔషధ గుణాలు గల మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు వాటిని పెంచడంలో అభిరుచి ఏర్పరచుకొని ఆరోగ్యకర వాతావరణాన్ని సమాజంలో సృష్టించే విధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ వై ఆంజనేయులు, కోఆర్డినేటర్ వాణి, శ్రావణ్, ఆది విష్ణు,బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్, సుచరణ్, తో పటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిలపై కఠిన చర్యలు

**గాజులరామారం సర్కిల్‌లో భవనాల జప్తు**

**రాజీవ్ గాంధీ నగర్‌లో తనిఖీలు చేపట్టిన మున్సిపల్ అధికారులు**

**- బకాయిలు వెంటనే చెల్లించకపోతే కఠిన చర్యలు: ఉప కమిషనర్ హెచ్చరిక**



కుత్బుల్లాపూర్, మార్చి 14 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని భవనాలపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతంలో పన్ను చెల్లించని కొన్ని భవనాలను అధికారులు జప్తు చేస్తూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.
శనివారం నిర్వహించిన ఈ తనిఖీ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్‌కు చెందిన టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు పాల్గొని పలు భవనాల పన్ను బకాయిల వివరాలను పరిశీలించారు. దీర్ఘకాలంగా ఆస్తి పన్ను చెల్లించని భవన యజమానులపై చర్యలు తీసుకుంటూ కొన్ని భవనాలను తాత్కాలికంగా జప్తు చేసినట్లు అధికారులు తెలిపారు.
ఈ సందర్భంగా గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో ఆస్తి పన్ను బకాయిలు ఉన్న భవన యజమానులు తక్షణమే తమ బకాయిలను చెల్లించాలని సూచించారు. నిర్లక్ష్యం కొనసాగితే మరిన్ని కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.
నగర అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరుల్లో ఆస్తి పన్ను ఒకటని, ప్రజలు బాధ్యతగా పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు

**బాచుపల్లి ఏపీఆర్ ప్రణవ్ ఆంటిల్లా బాధితులతో భేటీ**

**గ్రీన్ జోన్‌లో రహదారి నిర్మాణంపై తీవ్ర అభ్యంతరం**

**హైడ్రా చర్యలను అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం**



బాచుపల్లి, మార్చి 14 (విజన్ ఆంధ్ర): హైడ్రా పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసే చర్యలు ఆపాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ అన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ జరుగుతున్న చర్యలను అసెంబ్లీలో నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు.
బాచుపల్లి పరిధిలోని "ఏపీఆర్ ప్రణవ్ ఆంటిల్లా" కాలనీలో హైడ్రా చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులను శనివారం ఎమ్మెల్యే వివేకానంద్ పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో పరిస్థితులను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎండిఏ ప్లాట్ల విక్రయాల కోసం రియల్ ఎస్టేట్ దందాకు అనుకూలంగా గ్రీన్ జోన్‌గా ఉన్న ప్రాంతంలో అక్రమంగా రహదారి వేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించాల్సిన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా అనాలోచిత నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. హైడ్రా పేరుతో ప్రజలను భయపెట్టే చర్యలు కొనసాగితే వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తామని, ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ ఆంటిల్లా సంక్షేమ సంఘం సభ్యులు రాజిరెడ్డి, నాగిరెడ్డి, సంతోష్, ఆనంద్, రమణ, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, గాజుల సుజాత, రవి కిరణ్, జ్యోతి నరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు చంద్రగిరి సతీష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటయోధుల అమరుల వర్ధంతి సభ

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 14: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామ గుట్టల్లో శనివారం రోజున స్థానిక సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ
సాయుధ పోరాటం యోధులు అనభేరి,సింగిరెడ్డి మహ్మదపూర్ మృత వీరుల78 వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ
పేదలకు భూమి భుక్తి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజల విముక్తి కోసం అలుపెరుగని ప్రజా పోరాటాలు నిర్వహించి వెట్టి చాకిరీని రద్దు చేసేందుకు నైజాం సర్కార్ తో అలు పెరుగని పోరాటం చేసి1948 మార్చి14న హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ గ్రామంలోని భూషణ గట్లల్లో ఎన్ కౌంటర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా ప్రథమ కార్యదర్శి అమరజీవి అనభేరి ప్రభాకర్ రావుతో పాటు కామ్రేడ్ సింగిరెడ్డి భూపతి రెడ్డి,
కామ్రేడ్ ముస్కు చొక్కారెడ్డి,కామ్రేడ్
ఏలేటి మల్లారెడ్డి, కామ్రేడ్ అయిరెడ్డి భూంరెడ్డి,కామ్రేడ్ తూమోజు నారాయణ,
కామ్రేడ్ బి.దామోదర్ రెడ్డి,కామ్రేడ్ ఇల్లందుల పాపయ్య, కామ్రేడ్ పోరెడ్డి రాంరెడ్డి,కామ్రేడ్ నల్లగొండ రాజారాం కామ్రేడ్ సిక్కొద్దు సాయిల్,కామ్రేడ్ రోండ్ల మాధవరెడ్డి 12మంది అమరులయ్యారన్నారు. వారి అమరవీరుల స్మారక స్థూపం వద్ద 78వ వర్ధంతి సందర్భంగా శనివారం రోజున అమరులకు నివాళులు అర్పించి అనంతరం మహ్మదాపూర్ గుట్టల్లో అమరులైన
వారి సమాధుల వద్ద పూల మాలలు వేసి ఘనంగా నివాళులు శ్రద్ధాంజలి ఘటించి అనంతరం మహ్మదపూర్ మృత వీరుల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. స్మారక స్థూపం వద్ద జెండా ఎగరవేశారు.మహమ్మదాపూర్ గ్రామం నుండి అమరవీరుల స్మారక చిహ్నం గుట్ట వరకు రోడ్డు మంజూరైనట్టు కోటి రూపాయల నిధులు కూడా మంజూరైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, కరీంనగర్ జిల్లా సిపిఐ కార్యదర్శి పంజాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి అందే స్వామి, నియోజకవర్గ కన్వీనర్ జాగీర్ సత్యనారాయణ తోపాటు తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సభ్యులు,హుస్నాబాద్ నియోజకవర్గ కార్యవర్గ,జిల్లా కౌన్సిల్ సభ్యులు, నాయకులు మండల కార్యదర్శులు,సిపిఐ నాయకులు,కార్యకర్తలు,రైతులు కూలీలు శ్రేయోభిలాషులు అభ్యుదయ రచయితలు మేధావులు హాజరయ్యారు.

## ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని

# జయప్రదం చేయండి

## ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య.

తొర్రూరు మార్చి 14 :పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆర్.ఎం.పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గస్థాయి సమావేశం మార్చి 22 న నిర్వహించడం జరుగుతుందని ఇందులో ఆరు మండలాల అధ్యక్ష కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఏం చేయాలని కార్యాచరణ సిద్ధం చేయడం జరుగుతుందని ఆరు మండలాల నుండి వచ్చిన ప్రతినిధులు ఏ ఏ సమస్యలు ఉన్నాయో చర్చించే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ హాజరై రాబోయే రోజుల్లో కార్యాచరణకు ఏ ఏ అంశాలపై ముందుకు సాగాలని సూచిస్తే మంచిదని ఆయన కోరారు. గ్రామీణ వైద్యులందరూ సంఘాలకు అతీతంగా సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకునేందుకు ఉద్యమాల కైనా సిద్ధం కావాలని కోరారు.

## అమ్మ ఒడి ఎన్జీఓ అన్నదాత ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో

# సేవా కార్యక్రమం

బెల్లంపల్లి, మార్చి 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్జీఓ అన్నదాత ప్రాజెక్ట్ మరియు టెక్నో డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యాచకులు, నిరుపేదలు, దినసరి కూలీలు, బాటసారులకు సుమారు 200 మందికి భోజనం వడ్డించారు.
పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్వహించాలనే ఉద్దేశంతో 2020 ఏప్రిల్ 5న ప్రారంభించిన ఈ సేవా కార్యక్రమం ప్రస్తుతం 371వ వారానికి చేరుకుంది. ఈ రోజు ఒక గుప్త దాత సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా అమ్మ ఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఐదేళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమానికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. కార్యక్రమానికి బెల్లంపల్లి కన్నాబస్తీ 1వ వార్డు కౌన్సిలర్ కొయ్యాడ ప్రసన్న వెంకటేష్, 14వ వార్డు నాయకుడు అసాది మధు, అడ్వకేట్ కె. నరేందర్, కాంగ్రెస్ నాయకులు బొడ్డు రామకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల సువర్ణ, గన్నేవరం తిరుమలచారి, మేడిపల్లి రమేష్, భరత్ రుషి, ఎం.డి. యూసుఫ్, చెందుపట్ల లింగమూర్తి, కొలపూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు

## - కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సై



పెన్ పహాడ్, మార్చి 14(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో పదవ తరగతి వార్షిక పరీక్షలు శనివారం అత్యంత ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన తెలుగు పరీక్షకు విద్యార్థులు ఉత్సాహంగా హాజరవగా, మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాలలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ ధారావత్ లాలు నాయక్, ఎంపీడీవో ఏ. జానయ్య మరియు ఎస్సై కాస్తల గోపికృష్ణ పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్షల సరళిని క్షుణ్ణంగా సమీక్షించారు. విద్యార్థులకు కల్పించిన తాగునీరు, గాలి, వెలుతురు వంటి కనీస వసతులను పర్యవేక్షించిన అధికారులు, ఇన్విజిలేటర్లకు నిబంధనలపై పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా చూడాలని అధికారులను ఆదేశించారు.
మరోవైపు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెండు కేంద్రాలలోనూ ప్రత్యేకంగా ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణమే చికిత్స అందించేలా వైద్య సిబ్బంది మందులతో అందుబాటులో ఉన్నారు. ఎస్సై గోపికృష్ణ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అధికారులు, ఉపాధ్యాయులు మరియు పోలీసుల సమన్వయంతో తొలిరోజు పరీక్ష సాఫీగా ముగియడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణకు బాధ్యతలు

## - కొలన్ హన్మంత్ రెడ్డి శుభాకాంక్షలు

## మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్



కుత్బుల్లాపూర్, మార్చి 14 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ నియమితులైన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ బాధ్యతలు చేపట్టిన అనంతరం మహిళల సాధికారత కోసం మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఎర్రబెల్లి స్వర్ణ నాయకత్వం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పార్టీ కార్యకలాపాలను గ్రామ స్థాయి నుంచి మరింత విస్తరింపజేసి మహిళలను రాజకీయంగా చైతన్యవంతులను చేయడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలతో రైతుకు నష్టం

## - నష్టపోయిన మొక్కజొన్న చేను పరిశీలించిన వ్యవసాయ అధికారి

## - దుకాణ యజమానితో సెటిల్ చేసుకోవాలని రైతుకు సూచన



దౌల్తాబాద్, మార్చ్ 14(విజన్ ఆంధ్ర): మండలంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన రైతు దండు భూపాల్ సాగు చేసిన మొక్కజొన్న పంట నకిలీ విత్తనాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఎకరం మేర సాగు చేసిన మొక్కజొన్న పంటలో ఆకస్మికంగా విల్ట్ వ్యాధి సోకడంతో పంట మొత్తం ఎండిపోవడంతో రైతు తీవ్రంగా నష్టపోయాడు.
రైతు తెలిపిన వివరాల ప్రకారం, మండల కేంద్రంలోని సంగమేశ్వర ట్రేడర్స్ దుకాణంలో కొనుగోలు చేసిన విత్తనాలను నవంబర్ నెలలో తన పొలంలో విత్తినట్లు తెలిపారు. మొదట పంట బాగా పెరిగినప్పటికీ, కొద్ది రోజుల తర్వాత మొక్కలు ఒక్కొక్కటిగా వాడిపోవడం ప్రారంభమై చివరకు పూర్తిగా ఎండిపోయాయని రైతు వాపోయాడు. ఈ విషయాన్ని వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వ్యవసాయాధికారి సాయి కిరణ్ మంగళవారం రైతు చేనును పరిశీలించారు. అయితే పంట నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించకుండా, దుకాణ యజమానితో మాట్లాడుకొని సమస్యను పరస్పరం సెటిల్ చేసుకోవాలని రైతుకు సూచించినట్లు సమాచారం. లేదంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే విషయంపై సంగమేశ్వర ట్రేడర్స్ దుకాణ యజమాని నాగప్పను ప్రశ్నించగా, రైతుకు నష్టపరిహారంగా రెండు విత్తనాల ప్యాకెట్లు, రెండు దుక్కి మందు బస్తాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే తనకు జరిగిన నష్టం దీనికంటే చాలా ఎక్కువగా ఉందని రైతు పేర్కొన్నాడు.
పంట పూర్తిగా నష్టపోవడంతో అప్పులు చేసి సాగు చేసిన తాను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయానని రైతు దండు భూపాల్ ఆవేదన వ్యక్తం చేశాడు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై చర్యలు తీసుకొని తనకు తగిన నష్టపరిహారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

## - ఓసి జెసి జాతీయ నాయకులు, బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి



విజన్ ఆంధ్ర హుజురాబాద్ (మార్చి 14 )ఫైల్ నెంబర్ 3 రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని ఓసి జెసి జాతీయ నాయకులు బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఓసి జెసి నాయకులు ముచ్చ సమ్మిరెడ్డి చేపట్టిన నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి.. ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారని ఆరోపించారు. వేసంగి పంటలు చివర దశకు వచ్చినప్పటికీ రైతు భరోసా నిధులు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే నిదులు విడుదల చేసి రైతులకు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాల గడ్డ హుజూరాబాద్ నుండి రైతు పోరాటం ప్రారంభమైందన్నారు. యూరియా కొనుగోలుకు యాప్ లింకు పెట్టడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాప్ తో సంబంధం లేకుండా రైతులు నేరుగా యూరియా కొనుగోలు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ జనసేన

## - జనసేన నాయకులు పిల్లల జయసింహా

వెంకటాపురం (నూగూరు) మార్చి 14 (విజన్ ఆంధ్ర )  పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ జనసేన పార్టీ అని పార్టీ నాయకులు పిల్లల జయసింహ అన్నారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని పిల్లల జయసింహ ఇంటి ఆవరణలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన జనసేన పార్టీ పూర్తిస్థాయిలో వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందని తెలిపారు. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జనసేన పార్టీలో రూ 400 రూపాయలు సభ్యత్వం తీసుకోవడం ద్వారా సహజ మరణాలకు రూ.లక్ష రూపాయలతో పాటు అనుకోకుండా జరిగే ప్రమాదాలకు రూ 5 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా జనసేన పార్టీ ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు.  జనసేన పార్టీ 14వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన జెండా ఎగరవేసి పార్టీ కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ప్రతి జనసేన కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో  సాయి మెస్ రంజిత్, గిన్నెల వెంకట్రావు, తన్నీరు శ్రీనివాసరావు మేస్త్రి, సూరవీడు ఎడ్ల సంపత్ కుమార్, ఆలుబాకకు చెందిన జి. రాజేష్, బేతంచెర్ల బ్రదర్స్, చాకలి ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

# సోమవారం ఢై బజార్ వేలం నిర్వహణకు ఏర్పాట్లు

దౌల్తాబాద్, మార్చ్14(విజన్ ఆంధ్ర: దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం ఢై బజార్ వేలం నిర్వహించనున్నట్లు సర్పంచ్ ముచ్చుమర్రి అనురాధా రమేష్ తెలిపారు. ఆసక్తి గల వారు నిర్ణీత సమయంలో హాజరై వేలంలో పాల్గొనాలని ఆమె సూచించారు. వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు.

# ఏఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డీ కి గౌరవ డాక్టరేట్



మల్హార్, మార్చి 14 విజన్ ఆంధ్ర మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఓసివి బ్లాక్ 01 వనులు నిర్వహిస్తున్న ప్రముఖ వ్యాపార వేత్త, సామాజ సేవకులు, ఆధ్యాత్మికతత్పరులు ఏఎమ్మార్ కంపెనీ సిఎండి ఆల్తూరు మహేష్ రెడ్డి ని గౌరవ డాక్టరేట్ అవార్డు వరించిన్నట్లు ఏఎమ్మార్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎండి మహేశ్వర్ రెడ్డీ కి శుభాకాంక్షలు తెలియజేశారు. లోకమాన్య బాలగంగాధర్ తిలక్ పేరుతో 1921 లో ప్రారంభించబడిన తిలక్ మహారాష్ట్ర విద్యాపీఠ్ విశ్వవిద్యాలయం పుణెలోని సంస్థ ప్రాంగణంలో విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మహేశ్వర్ రెడ్డి డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఏఎమ్మార్ సంస్థల సిఎండి మహేశ్వర్ రెడ్డీ కి గౌరవ డాక్టరేట్ అవార్డు రావడం పట్ల ఏఎమ్మార్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# 13 వ వార్డు సమస్యలన్ని పరిష్కరిస్తా

## - కౌన్సిలర్ తో వార్డు లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ రొంటాల సుహాసిని



విజన్ ఆంధ్ర, హుజురాబాద్ (మార్చి)14 ఫైల్ నెంబర్ 2  ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజున హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని 13వ వార్డును సందర్శించడం జరిగింది. చైర్ పర్సన్ సుహాసిని 13వ వార్డుకు మొదటిసారిగా వచ్చిన సందర్భంగా స్థానిక 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు ,వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు ప్రజలు స్వాగతం పలికి చైర్ పర్సన్ సుహాసిని కి శాలువాలతో సన్మానం చేసారు. అనంతరం వార్డులో ఉన్న సమస్యలు చైర్మన్ సుహాసిని దృష్టికి స్థానిక కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు స్థానికులు వార్డు సమస్యలు చెప్పడం జరిగింది. స్పందించిన చైర్ పర్సన్ సుహాసిని 13వ వార్డు కౌన్సిలర్ సందమల్ల పుణ్యబాబు స్థానిక ప్రజలతో కలిసి ప్రతి గల్లి గల్లికి తిరిగి వార్డులో ఉన్న డ్రైనేజీలు,పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో త్వరితగతిన డ్రైనేజీలు పారిశుధ్యం తొందరగా క్లీన్ చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని చైర్ పర్సన్ మున్సిపల్ సిబ్బందికి తెలిపారు సమస్యలపై స్పందించిన మున్సిపల్ చైర్మన్ సుహాసిని కి 13వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

## -- జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ గౌరవ కార్యదర్శి వి మాధవి లత

యాదాద్రి మార్చి 14 వలిగొండ (విజన్ ఆంధ్ర) ఈనెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ గౌరవ కార్యదర్శి వి మాధవి లత పిలుపునిచ్చారు శనివారం రామన్నపేట మండలం

రామన్నపేటలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ గౌరవ అధ్యక్షులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ జయరాజు సూచన మేరకు ఈనెల మార్చి 28న నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28 న నిర్వహించబడనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, వివిధ శాఖల మధ్య



సమన్వయం, పెండింగ్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించే విధానాలపై విస్తృతంగా చర్చించారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ కేసులను స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ లోక్ అదాలత్ లో అత్యధిక కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసు యంత్రాంగం పూర్తి సహకారం అందచేయాలని, పోలీసు వారు ముందస్తుగా లోక్ అదాలత్ నోటీసులను రాజీకి ఆమోదయోగ్యమగు కేసులలోని కక్షిదారులకు అందచేయాలని, రామన్నపేట కోర్టు పరిధిలోని ప్రతీ మారుమూల గ్రామములోని ప్రజలకు ఈ లోక్ అదాలత్ నిర్వహణ సమాచారం అందచేసేటట్లుగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపి, కోర్టు ప్రాంగణములో ప్రతీ రోజు ప్రి సిట్టింగ్స్ జాతీయ లోక్ అదాలత్ వరకు నిర్వహించబడుతా యని ఈ అవకాశం కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా తగిన ప్రచారం చేయాలని పోలీసువారికి సూచనలు అందచేసారు. ఈ సమావేశంలో  మండల న్యాయ సేవా సమితి అనాన్నపేట గౌరవ చైర్ పర్సన్ సీనియర్ సివిల్ జడ్జి జి సబితా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్ శిరీష రెండవ తరగతి మెజిస్ట్రేట్ కోర్టు రామన్నపేట న్యాయమూర్తి దంతూరి సత్తయ్య ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏపీపీ నిజాముద్దీన్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఎన్ శ్రావణ్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం ఏ మజీద్ బార్ సభ్యులు ప్యానల్ అడ్వకేట్లు ఎం వెంకట్ రెడ్డి బి డేవిడ్. రావన్నపేట సిఐ ఎన్ వెంకటేశ్వర్లు మోత్కూరు ఎస్ఐ సి వెంకటేశ్వర్లు వలిగొండ ఎస్ఐ వి యుగంధర్ అడ్డగూడూరు ఎస్ఐ కె వెంకట్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు



# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన..

సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు.'అరైవ్-అలైవ్' నినాదంతో సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకోవద్దని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై సూచించారు.

# ఎస్సీ వర్గీకరణ ప్రకారం పార్టీలు రిజర్వేషన్ కల్పించాలి

**-బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావువులి**



నేలకొండపల్లి, మార్చి 14 (విజన్ ఆంధ్ర): ఎస్సీ వర్గీకరణ ప్రకారం రాజకీయ పార్టీలు రిజర్వేషన్ కల్పించి రాబోయే ఎంపిటీసీ, జడ్పిటీసీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సమన్యాయం పాటిస్తూ రిజర్వేషన్లు కేటాయించాలని బహుజన సమాజ్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు కోరారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంపిటిసీ, జడ్పిటీసీ ఎన్ని కల్లో రిజర్వేషన్ ప్రకారం ఎస్సీ ఉపకులాలతోపాటు మహిళలకు కూడా 33శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడే అన్ని వర్గాల ప్రజలకు సమాన రాజకీయ అవకాశం దక్కినట్టు అవుతుందని బొడ్డు బాబురావు అన్నారు.

# పదో తరగతి పరీక్షలు ప్రారంభం

నేలకొండపల్లి, మార్చి 14 (విజన్ ఆంధ్ర) : పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలం లోని సింగారెడ్డిపాలెం గురుకుల పాఠశాల, చెరువుమాధారం ఉన్నత పాఠశాల, నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 425 మందికి 424 మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు పర్యవేక్షించారు. స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను డిపార్ట్మెంట్ ఆఫీసర్లు తీసుకెళ్లారు. అర గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలలోకి వెళ్లారు,



# ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల నూతన గృహప్రవేశానికి హాజరైన ప్రణవ్...

**- కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులకు మేలు...**

**- రానున్న రోజుల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ..**



విజన్ ఆంధ్ర హుజురాబాద్ (మార్చి 14) ఫైల్ నెంబర్ 4 రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లిచ్చి వారిని ఆదుకుంటున్నామని తద్వారా ఇళ్లు కట్టుకోవాలనుకున్న వారి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజురాబాద్ మండల పరిధిలోని శాలపల్లి (ఇందిరానగర్),కాట్రపల్లిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏళ్ల కల నెరవేరుతున్న సందర్భంలో లబ్ధిదారులు ప్రణవ్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జీవితంలో సొంతింటి కల అనేది మనిషి ముఖ్య ఉద్దేశ్యమని దాన్ని కాంగ్రెస్ పార్టీ నెరవేర్చడం పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని,వారి ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,అర్హులైన లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని సూచించారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా సమస్యలకు పరిష్కారం చూపెడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,సర్పంచులు,వార్డు సభ్యులు మండల,పట్టణ అధ్యక్షులు,మహిళా నాయకులు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సజావుగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

బెల్లంపల్లి ప్రతినిధి , మార్చి 14 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలో శనివారం పదో తరగతి వార్షిక పరీక్షలు సజావుగా ప్రారంభమయ్యాయి. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలో అధికారులు పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. పట్టణంలో మొత్తం ఐదు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మొత్తం 1069 మంది విద్యార్థులలో 1065 మంది హాజరై, నలుగురు గైర్హాజరయ్యారు. సెంట్ మేరీస్ హైస్కూల్ కేంద్రంలో 240 మంది, యువసంఘటన హైస్కూల్ కేంద్రంలో 215 మంది, జిల్లా పరిషత్ బజార్ ఏరియా హైస్కూల్ కేంద్రంలో 218 మంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల కేంద్రంలో 152 మంది, సాంఘిక సంక్షేమ సీవోఈ పాఠశాల కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.

మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరిగే ఈ పరీక్షల్లో, విద్యార్థులు ఎలాంటి కాపీలకు పాల్పడకుండా ఉండేందుకు సిట్టింగ్ స్క్వాడ్ వ్యవస్థ, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు పూర్తిగా నిషేధించబడ్డాయి.

పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. అదనంగా, కేంద్రాల 200 మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లను పరీక్ష సమయంలో మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులు ముందుగా ఉదయం 8 గంటలకు కేంద్రాలకు చేరుకుని, ఎలాంటి అసౌకర్యం లేకుండా పరీక్షలు నిర్వహించబడ్డాయి. అధికారులు విద్యార్థుల కోసం అవసరమైన సదుపాయాలను కూడా అందించారు.

# గాలికుంటు వ్యాధి నివారణకు వేసిన టీకాలు

**- సిద్దులూరు గ్రామంలో ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు**

**- గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 14 ( విజన్ ఆంధ్ర ) : గాలికుంటు వ్యాధి నివారణకు పశు వైద్యులు పశువులకు టీకాలు వేశారని సిద్దులూరు గ్రామ సర్పంచ్ ఎం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21 ఎద్దులు, 23 గేదెలు, 4 ఆవులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణకు పశు వైద్యులు టీకాలు వేశారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు జె. సంతోష్ రెడ్డి సిబ్బంది ఎండి ఇక్బాల్,కే ఆంజనేయులు రైతులు పాల్గొన్నారు.

పశు వైద్యులు సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గాలుకుంటు వ్యాధి సోకిన పశువుల పాల దిగుబడి తగ్గుతుంది అని అన్నారు.

చూలు ఉన్న పశువులు అబార్షన్ అయ్యే సందర్భం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పశువు నోటిలో, కాళ్ల గిట్టల మధ్య గాయాలు ఏర్పడి మేత మేయలేక నీరసించి చనిపోయే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నిజాంసాగర్ బ్యాక్‌వాటర్స్‌లో యువకుడు మృతి

పెద్ద శంకరంపేట: విజన్ ఆంధ్ర: మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం జుకాల్ గ్రామానికి చెందిన బెస్తా లక్ష్మయ్య (25) చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులోని యెల్లమ్మరాళ్లపాయ సమీపంలో ఉన్న నిజాంసాగర్ బ్యాక్‌వాటర్స్‌కు శుక్రవారం మధ్యాహ్నం తన సోదరులు సంగమేశ్, దత్తులతో కలిసి చేపల వేటకు వెళ్లిన లక్ష్మయ్య తెప్పపై ఉండగా అనుకోకుండా జారి నీటిలో పడిపోయాడు.సాయంత్రం వరకు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు గాలింపు చేపట్టినా ఫలితం లేకపోయింది. శనివారం ఉదయం మళ్లీ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చేపట్టగా ఉదయం సుమారు 8 గంటల సమయంలో లక్ష్మయ్య మృతదేహం లభించింది. చేపల వలలో చిక్కుకోవడంతో ఈదలేక మునిగి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. ఈ ఘటనపై శంకరంపేట (ఏ) ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## పెద్ద శంకరంపేట్‌లో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్ష -- 6 మంది గైర్హాజరు



పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ లో పదో తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మొత్తం 427 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 421 మంది పరీక్షకు హాజరయ్యారు. 6 మంది విద్యార్థులుగైర్హాజరయ్యారు.బాలుర ఉన్నత పాఠశాలలో మొత్తం 207 మంది విద్యార్థులు ఉండగా, 202 మంది పరీక్షకు హాజరయ్యారు. 5 మంది గైర్హాజరయ్యారు.జడ్పి హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులకు హాల్‌టికెట్లు జారీ చేయగా, 219 మంది హాజరై పరీక్ష రాశారు. ఒక విద్యార్థిని గైర్హాజరైంది.పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని ఎంఈఓ శేఖర్ తెలిపారు.

## చీదెళ్ల పల్లె దవాఖానకు అండగా పరెడ్డి సీతారాం రెడ్డి

### - రూ. 20 వేల విలువైన ఫ్రిడ్జ్ విరాళం

పెన్ పహాడ్, మార్చి 14 (విజన్ ఆంధ్ర): గ్రామ ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి, సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో వెలసిన పల్లె దవాఖానకు కాకతీయ విద్యాసంస్థల చైర్మన్, మాజీ సర్పంచ్ పరెడ్డి సీతారాం రెడ్డి సుమారు రూ. 20,000 విలువైన ఫ్రిడ్జ్‌ను (శీతలీకరణ యంత్రం) శనివారం బహూకరించి తన ఉదారతను చాటుకున్నారు. దవాఖానలో వ్యాక్సిన్లు, అత్యవసర ఇంజెక్షన్లు, ఇతర కీలక మందులను తక్కువ ఉష్ణోగ్రత వద్ద భద్రపరచడానికి ఫ్రిడ్జ్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలుసుకున్న ఆయన, తక్షణమే స్పందించి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీతారాం రెడ్డి మాట్లాడుతూ.. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలన్నదే తన ఆకాంక్ష అని, దవాఖాన అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, కీర్తి ఎలమంచయ్య గౌడ్, రాజశేఖర్, నర్సిరెడ్డి, సొంటి శ్రీను మరియు వైద్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి ప్రియాంక, సెకండ్ ఏఎన్ఎం మాధవి, ఆశా వర్కర్లు జక్కి నాగమణి, రాణి, లీలావతి, లలిత, వనజ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఎమ్మెల్యే కుమారుని వివాహానికి హాజరైన ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్



గద్వాల మార్చి 14 (విజన్ ఆంధ్ర) గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కుమారుడు సాయి సాకేత్ రెడ్డి ఐశ్వర్యల వివాహ కార్యక్రమానికి ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల జిల్లా మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్, ఓబీసీ జిల్లా నాయకులు నల్లారెడ్డి, అలంపూర్ వ్యవసాయ మార్కెటి కమిటీ చైర్మెన్ దొడ్డప్ప, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సోలార్ సౌర విద్యుత్తు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట మార్చి 14 ( విజన్ ఆంధ్ర) ఇందిర సౌరగిరి జల వికాసం పథకంలో భాగంగా అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో సోలార్ సౌర విద్యుత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శనివారం అచ్చంపేట నియోజకవర్గం లోని బల్మూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ప్రతి ఇంటిపై సోలార్ సౌర విద్యుత్తు పలకల ఏర్పాటు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటిపై మూడు కిలోవాట్ల రూఫ్ టాప్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈ ప్రాజెక్టు ద్వారా గృహ అవసరాలకు కరెంటు విని గించుకోవడంగించుకోవడం కాకుండా మిగిలి విద్యుత్తును గ్రేడింగ్ కు సరఫరా చేస్తూ గ్రామస్తులు ఆదాయం పొందుతారని ఆయన అన్నారు మొదటిసారిగా అచ్చంపేట నియోజకవర్గం లోని మాచారం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామం తర్వాత బల్మూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో సౌర సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సర్వ విద్యుత్తు అందించడమే ప్రభుత్వ



లక్ష్యమని ఆయన పేర్కొన్నారు ఇది పర్యావరణహితమైన గ్రామంగా కావడంతో పాటు ఆదర్శవంతమైన సౌర గ్రామంగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి రాధాకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్ మండల నాయకులు మశన్న సంబంధిత అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 10వ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల బాచి 14 (విజన్ ఆంధ్ర) పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ నిర్వహించాలని, విద్యార్థులు ఇన్విజిలేటర్లు, ఇతర ఎవరూ కూడా పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్ తీసుకురాకుండా కట్టుదిట్టంగా తనిఖీలు చేయాలన్నారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, ఫ్యాన్లు వెలుతురు ఉండేలా చూడాలని, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ



అధికారిని విజయలక్ష్మి, జిల్లా పరీక్షల సమన్వయకర్త శ్రీనివాసులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా సెంటర్ల ముందు సౌకర్యాలు కల్పించాలని కోరిన ఎం సిపిఐయు పార్టీ

బెల్లంపల్లి, మార్చి 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి లో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్ష ముగించుకుని బయటకు వచ్చిన తర్వాత తాత్కాలిక సౌకర్యాలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. హాస్టళ్ళ నుండి వచ్చే విద్యార్థులకు వారి వాహనాలు రావడానికి కొంత సమయం పడడంతో, వారు ఎండలో రోడ్డు మీద నిలబడుతున్నారని,ఈ సమయంలో విద్యార్థులు నీరసం, అలసటకు లోనవుతూ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు కావున స్థానిక అధికారులు మరియు విద్యా శాఖపై , తక్షణమే పరీక్షా సెంటర్ల ముందు టెంట్లు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎం సిపిఐయు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

## గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ ప్రత్యేక ఫోకస్ - ఐదవ వార్డులో నీటి సమస్యకు పరిష్కారం.

### - బోరుమోటర్ బిగించి నీటి ఎదడికి సమస్య తీర్చిన సర్పంచ్ కొమ్ము కృష్ణ.

నందిగామ:మార్చ్ 14(విజన్ ఆంధ్ర న్యూస్): రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రశీలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ వార్డులో వార్డుసభ్యులు చిశీచెట్టి లత శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎండాకాలం మంచినీటి ఎదడి సమస్యకు పరిష్కరంగా శనివారం బోరుమోటర్ ఏర్పాటు చేసి ఐదవ వార్డులో నీటి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడటం లక్ష్యంగా ముందుకు సాగుతామన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, వార్డుసభ్యులు బొమ్మగళ్ళ నరసింహులు,శివగల్ల ప్రవీణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అడ్మిషన్లు నమోదు చేసుకోవాలి

సూర్యాపేట మార్చి 14:(విజన్ ఆంధ్ర) కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ హైదరాబాద్ 2026 – 27 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులు అడ్మిషన్లు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం ప్రకటనలో తెలిపారు. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లొమా కోర్సు సంబంధించి 6 సెమిస్టర్లు ఉంటాయని, మొత్తం సీట్లు 60 ఉన్నాయని తెలిపారు. 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉత్తీర్ణులై ఉండాలని, ప్రవేశం పూర్తిగా 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా ఉంటుందన్నారు.10 ప్లెస్ 2 ఎంపిసి పూర్తి చేసిన వారు నేరుగా రెండో సంవత్సరంలో చేరవచ్చని, గరిష్టంగా 23 ఏళ్లు ఉండాలని, ఎస్సి,ఎస్టీ అభ్యర్థులకు 25 ఏళ్ల అర్హతలు ఉండాలని పేర్కొన్నారు. ఎంపికైన ప్రతి విద్యార్థికి నెలకు రూ. 2,500 స్టైపెండ్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. పూర్తి వివరాలు klbiiht.telangana.gov.in, ‡yîTsTTýÙ iihthyderabad@gmail.com, 040–29367009 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# ప్రశాంత వాతావరణంలో కొనసాగిన పదవ తరగతి పరీక్షలు



బోధన్, మార్చి14 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శనివారం ప్రారంభమైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో భాగంగా బోధన్,సాలూర మండలాలలోని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్లు మండల విద్యాధికారి నాగయ్య తెలిపారు. శనివారం నిర్వహించిన ప్రథమ భాష తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని ఆయన పేర్కొన్నారు. బోధన్, సాలూర మండలాలలో ఏర్పాటు చేసిన 13 పరీక్షా కేంద్రాలలో మొత్తం 3279 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉండగా, అందులో 3268 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయన వివరించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయబడినట్లు, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



వెంకటాపురం (నూగూరు) మార్చి 14 (విజన్ ఆంధ్ర ) : పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు.శనివారం ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రము లోని రెవెన్యూ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. మండలంలో 31 మంది లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటి సరస్వతి, వివిధ గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, తహశీల్దార్ వేణు గోపాల్, సోసైటీ మాజీ చైర్మన్ చిడెం మోహన్ రావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు చిడెం శివ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు బాలసాని వేణు, మన్యం సునీల్ చిట్టెం సాయి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై

# రాజకీయ కసరత్తు

### నాలుగు స్థానాల కోసం నేతల మధ్య పోటీ...

### పార్టీల్లో అంతర్గత చర్చలు వేగం

బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 14 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న కో-ఆప్షన్ సభ్యుల నియామకంపై పట్టణ రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. మున్సిపల్ కౌన్సిల్‌లో ఖాళీగా ఉన్న నాలుగు కో-ఆప్షన్ సభ్యుల స్థానాలను భర్తీ చేయాల్సి ఉండటంతో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సామాజిక వర్గాల ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీంతో పట్టణంలో ఈ నియామకాలపై రాజకీయ చర్చలు జోరందుకున్నాయి.

మున్సిపాలిటీలో అధికార పార్టీకి చెందిన కొందరు నేతలు తమకు అనుకూలంగా ఉన్న కార్యకర్తలకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించాలనే ప్రయత్నాలు చేస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా తమ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

సాధారణంగా మున్సిపల్ కౌన్సిల్‌లో ఎన్నికైన కౌన్సిలర్లు ప్రత్యేక సమావేశం నిర్వహించి కో-ఆప్షన్ సభ్యులను ఎంపిక చేస్తారు. ఈ సభ్యులు కౌన్సిలర్లతో సమాన హోదా కలిగి ఉండటంతో పాటు మున్సిపల్ సమావేశాల్లో పాల్గొని పట్టణ అభివృద్ధి అంశాలపై సూచనలు ఇవ్వగల అవకాశమూ ఉంటుంది. అందువల్లే ఈ పదవులకు రాజకీయంగా మంచి ప్రాధాన్యత ఉండటంతో పలువురు నాయకులు ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది.

పుర చట్టం 2019 ప్రకారం...

తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం కో-ఆప్షన్ సభ్యులను నియమించే విధానం అమల్లో ఉంది. వీరు కౌన్సిలర్లకు సమాన హోదా కలిగి ఉంటారు. గౌరవ వేతనంతో పాటు ఇతర ప్రోత్సాహకాలు కూడా అందజేస్తారు. అయితే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో మాత్రం వీరికి ఓటు హక్కు ఉండదు. కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు 45 రోజులలోపు పుర కమిషనర్ ప్రత్యేకంగా నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. అర్హులైన అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించి, మైనార్టీ కోటాలో పోటీ పడే వారు తమ కుల ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించి ఓటింగ్ ద్వారా సభ్యులను ఎంపిక చేస్తారు. ఓటింగ్‌లో సమాన ఓట్లు వచ్చినట్లయితే లాటరీ పద్ధతిలో నిర్ణయం తీసుకునే నిబంధన కూడా ఉంది.

నలుగురికి అవకాశం...

మున్సిపల్ చట్టం ప్రకారం ప్రతి మున్సిపాలిటీలో నలుగురిని కో-ఆప్షన్ సభ్యులుగా నియమించుకునే అవకాశం ఉంటుంది. మున్సిపాలిటీలో ప్రాతినిధ్యం లేని మైనార్టీలకు అవకాశం కల్పించేందుకు ఈ నియామకాలు చేస్తారు. మైనార్టీలలో ఒక పురుషుడు, ఒక మహిళతో పాటు క్రిస్టియన్ మైనార్టీ, జైనర్ తదితర మతాలకు చెందిన వ్యక్తులను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

అలాగే ప్రతి మున్సిపాలిటీలో ఒకటి లేదా రెండు స్థానాలు మహిళలకు కేటాయించే అవకాశమూ ఉండటంతో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అవకాశం ఉంటుంది.

ఇప్పటికే పలువురు ఆశావహులు ఈ పదవుల కోసం ప్రయత్నాలు ప్రారంభించగా, అధికార పార్టీకి చెందిన నేతలు, స్థానిక నాయకులు తమ అనుచరులకు అవకాశాలు కల్పించేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. కొందరు అభ్యర్థులు మున్సిపల్ కౌన్సిలర్లను సంప్రదిస్తూ మద్దతు కూడగట్టే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. దీంతో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికపై పట్టణంలో రాజకీయ చర్చలు మరింత వేడెక్కుతున్నాయి.

మరోవైపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారన్నదానిపై కూడా ఆసక్తి నెలకొంది. సమావేశం నిర్వహించిన వెంటనే కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ చేపట్టే అవకాశముందని మున్సిపల్ వర్గాలు పేర్కొంటున్నాయి.

మొత్తానికి బెల్లంపల్లి మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక రాజకీయంగా ఆసక్తికరంగా మారగా, చివరకు ఈ నాలుగు స్థానాలు ఎవరికీ దక్కుతాయన్నదానిపై పట్టణ ప్రజలు, రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. త్వరలో జరిగే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంతో ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# పదవి భార్యది... పెత్తనం భర్తది..

### మహిళా ప్రజా ప్రతినిధి భర్తకే ప్రోటోకాల్ ఎక్కువ..

### వారిస్థానాల్లో పెత్తనం చెలాయిస్తున్న భర్తలు..

### కౌన్సిలర్ మొదలు చైర్ పర్సన్ వరకు ఇదే తంతు..

### విధి నిర్వహణలో సమస్యలు ఎదుర్కొంటున్న అధికారులు..

### అధికారుల పక్కన నిలబడి సమీక్షలు నిర్వహించడానికి ఆయనకు ఉన్న అధికారం ఏమిటి..?



సూర్యాపేట మార్చి 14 : (విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మునిసిపాలిటీలలో చైర్‌పర్సన్‌లుగా భార్యలు ఎన్నికైనప్పటికీ, వారి భర్తలు తెరవెనుక ఉంటూ అధికారాలను చలాయిస్తున్నట్లు,అధికార కార్యకలాపాల్లో చురుకుగా ఉంటూ నిర్ణయాలు తీసుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. పట్టణ పాలన ప్రగతి ప్రణాళిక లో నిబంధనలు గాలికి ఎగురుతున్నాయి. అధికారికంగా ఎలాంటి సంబంధం లేని 'అన్యం' వ్యక్తులు క్షేత్రస్థాయిలో చక్రం తిప్పుతుంటే, ప్రభుత్వ యంత్రాంగం వారి వెంటే పరుగులు తీయడం విస్మయం కలిగిస్తోంది. ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి, ఆ 'నీడ' వ్యక్తి ఇచ్చే ఆదేశాలకు అధికారులు సలాం కొడుతూ విధులు నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీస నిబంధనలు కూడా పాటించకుండా అధికారులు కళ్లు మూసుకుని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడంపై పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని తుంగలో తొక్కేలా సాగుతున్న ఈ 'నీడ' పాలనపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. చైర్మన్ పలు కార్యక్రమంలో లేకున్నా భర్త ప్రభుత్వ అధికారుల వాహనాల్లో ముందు కూర్చొని హుందా గా తిరుగుతున్నాడని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే గత నాలుగు రోజుల క్రిందట 60 ఫీట్ల రోడ్డులో గల ఒక ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ అధికారులను,కార్మిక సిబ్బందిని పిలిపించుకొని సమావేశం ఏర్పాటు చేసి వారితో ఎవరి మాట నేను వినను అంటూ గట్టిగా వార్నింగ్ ఇచ్చి నేను చెప్పిందే వేదంమని.. ఆదేశాలు జారీ చేస్తున్నారని.. అన్ని విషయాలు తనకే చెప్పాలని హుకుం జారీ చేస్తున్నారని, చైర్మన్ భర్త వారిని అనడంతో సతులకు బదులుగా పతులు విధుల్లో జోక్యం చేసుకోవడం ఏమిటని పలువురు అధికారులు,కార్మికులు గుసగుసలాడుతున్నారు. రాజకీయంగా మహిళలకు చేయూతనివ్వాలని అవకాశాలు కల్పించాలని 50శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించినప్పటికీ ఆ లక్ష్యం కొన్ని చోట్ల పక్కదారి పడుతుంది.పదవుల్లో భార్యలు ఉన్నప్పటికీ భర్తలే స్థానిక సంస్థల పాలనలో పవర్ చూపిస్తున్నారు. దీంతో ప్రజాబలంతో గెలిచిన మహిళల ప్రజాప్రతినిధులు ఇంటికే పరిమితం అవుతుండగా భర్తలే పెత్తనం చలా ఇస్తున్నారు. చివరకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సైతం వారి చేతుల మీదుగానే నడిపిస్తున్నారు. దీంతో మహిళలు రాజకీయంగా పదవుల్లో ఉన్న పాలనలో స్వతంత్రంగా వ్యవహరించలేక సతమతమవుతున్నారు. సూర్యాపేట మున్సిపాలిటీలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ వాటర్ సప్లై, సిబ్బంది ఏ పనైనా మహిళ చైర్మన్ భర్త చెప్పిందే ప్రభుత్వ ఉద్యోగులు చేయాల్సిన పరిస్థితి ఉంది. వాస్తవానికి ఎన్నికైన చైర్మన్ స్థానికంగా పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉండగా చైర్మన్ భర్త చెప్పిందే కిందిస్థాయి ఉద్యోగులు చేయక తప్పడం లేదు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిధుల కేటాయింపులో కూడా అధికారులకు పతులు చెప్పిందే వేదం ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధులు సంతకాలకే పరిమితం అవుతున్నారు.ప్రజలు ఓటేసి ఎన్నుకున్నది ఒకరినైతే, అధికారం చలాయిస్తుంది మరొకరు. అసలు తాము ఓటు వేసింది ఎవరికి అనే అనుమానం కలుగుతుంది ప్రజలకు..జిల్లాలో కొంతమంది అధికారుల పక్కన కుర్చీలో దర్జాగా ఆసీనులైన మహిళా చైర్ పర్సన్,కౌన్సిలర్ భర్తలను ఉద్దేశించి జనంలోంచి వచ్చే సందేహాలు ఇవి. ఇలాంటి సందర్భాలు ఎన్నోసార్లు ప్రథమ పౌరురాలికి ఎదురవుతున్నాయి. ఆధిపత్య ధోరణితో భర్తో, తండ్రో, కుమారుడో, మరో కుటుంబ సభ్యుడో పెత్తనం సాగిస్తున్న తీరు మారడం లేదు.అధికారుల పక్కన నిలబడి సమీక్షలు నిర్వహించడానికి ఆయనకు ఉన్న అధికారం ఏమిటి..?మహిళా ప్రజాప్రతినిధుల విధుల నిర్వహణలో భర్తల పెత్తనం రాజ్యాంగ విరుద్ధమని అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.